
**టాప్ న్యూస్**



## తెలంగాణకు ప్రధాని మోదీ

- మే 9న రాక.. అభివృద్ధి పనులకు శ్రీకారం

02



## ఆస్తి గొడవల వల్లే కొత్త పార్టీ

- కేసీఆర్ కుటుంబంపై సీబీఐ విచారణ జరగాలి
- మంత్రి వివేక్ వెంకటస్వామి డిమాండ్

02

## పూసుకున్నోళ్ళకు పూసుకున్నంత

- బర్నాల్ ఫొటో షేర్ చేసిన టీఆర్ఎస్
- అంతకుముందు ఒరిజినల్ ఒరిజినలే అంటూ బీఆర్ఎస్ కోల్ గేట్ ఫొటో పోస్ట్




02

Follow: @ANNTELUGU

26-04-2026

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 119 పేజీలు-08 వెల-రూ.1

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



**కంది రామచంద్రారెడ్డి**
**వీకెండ్ అనాలసిస్**

## కవిత తొలి అడుగు సక్సెస్

ఈ వారం రాజకీయ క్షేత్రంలో అనూహ్య మలుపులు, సంచలన ప్రకటనలు ఉత్కంఠను రేకెత్తించాయి. ప్రధానంగా తెలంగాణ రాజకీయాల్లో 'కవిత' కొత్త అడుగు సరికొత్త చర్చకు తెరలేపింది. అధికారం కోసం ఆరాటం ఒకవైపు.. ఉనికిని చాటుకునే పోరాటం మరోవైపు. కవిత ఎంట్రీతో రాష్ట్ర రాజకీయాల్లో పాత లెక్కలు మారి, కొత్త సమీకరణాలు మొదలయ్యాయి. సొంత అజెండాతో, సెన్సేషనల్ పేరుతో కవిత వేసిన అడుగు టీఆర్ఎస్ పాలిటిక్స్‌లో ఎలాంటి భూకంపాన్ని సృష్టించబోతోంది? కవిత ప్రకటన రాగానే బీఆర్ఎస్ ఎందుకు ఎటాక్ లోకి వెళ్ళింది? తండ్రిని 'మరమనిషి' అని, అన్నను 'అపరిణతి' గల నేత అని ఆమె చేసిన వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు వ్యూహం ఏమిటి? ఎమ్మెల్సీల ఆమోదంతో అజారుద్దీన్ మంత్రి పదవిపై గవర్నర్ సస్పెన్స్ తొలగించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఊరటనివ్వగా, ఒకే వారం మూడు అంశాలు సీఎం రేవంత్ కు కలిసొచ్చాయి. ఆర్టీసీ సమ్మె పరిష్కారంలో ముఖ్యమంత్రి చూపిన చొరవ కార్మికకుటుంబాల ప్రశంసలందుకుంది. తమిళనాట 'తళపతి' విజయ్ రాజకీయ సునామీ మొదలవ్వబోతుందా? బెంగాల్ కోటలో మమతా బెనర్జీ పట్టు నిలుస్తుందా? తేజస్వీ సూర్య వ్యాఖ్యలతో జరిగిన డ్యామేజ్ కంట్రోల్ చేయడానికి టీబీజేపీ పడుతున్న ఇబ్బందులు ఏమిటి?

**- ఏఎన్ఎన్- మహా పత్రిక సీఈవో, ప్రముఖ జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి అందిస్తున్న విశ్లేషణ**

ఎడిటోరియల్ పేజీ 4లో



# టీఆర్ఎస్

## కొత్త పార్టీ ప్రకటించిన కల్వకుంట్ల కవిత

### తెలంగాణ కోసమే తెలంగాణ రాష్ట్ర సేన

- కేసీఆర్ మారిన మర మనిషి
- ఆ నాటి కేసీఆర్ వేరు.. ఈ నాటి కేసీఆర్ వేరు
- ఆసారు.. ఇక రారు అంటూ తీవ్ర వ్యాఖ్యలు
- రేవంత్ సర్కార్‌ది కర్కోటక పాలన
- ఉచిత విద్య, వైద్యమే పార్టీ ధ్యేయం
- ఖచ్చితంగా ప్రభుత్వం ఏర్పాటుచేస్తాం.. సీఎం అవుతా
- తెలంగాణ గడ్డపై పాంచజన్యం పూరించిన కవిత

(హైదరాబాద్ - మహా)

*తెలంగాణ రాజకీయ చరిత్రలో ఎన్నడూ చూడని ఒక అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. ఉద్యమ కాలం నుంచి తండ్రి వెంటే ఉండి, అధికారంలోనూ కీలక పాత్ర పోషించిన కల్వకుంట్ల కవిత తన రాజకీయ ప్రయాణంలో అత్యంత సాహసోపేతమైన నిర్ణయాన్ని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన' అనే సరికొత్త రాజకీయ పక్షాన్ని ఏర్పాటు చేస్తూ, గత పదేళ్ల పాలనలోని లోపాలను బహిరంగంగా అంగీకరించి రాజకీయ వర్గాలను దిగ్భ్రాంతికి గురిచేశారు. తెలంగాణ ఆత్మను కోల్పోయిన బీఆర్ఎస్ స్థానంలో, మళ్లీ ఉద్యమ ఆకాంక్షలను ప్రతిబింబించేలా, సామాజిక న్యాయాన్ని పునాదిగా చేసుకుని ఈ పార్టీని ముందుకు నడుపుతానని ఆమె ఉద్వేగభరితంగా ప్రసంగించారు. అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల ఆశయాలు మరుగునపడిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఒక తల్లి మనసుతో ప్రజల కష్టాలు తీర్చేందుకు సిద్ధమైనట్లు ఆమె ప్రకటించారు.

మిగతా 2లో



### కేసీఆర్ రథం దారితప్పింది

కేసీఆర్ ఆధ్వర్యంలో నడిచిన తెలంగాణ ఉద్యమ రథం, తర్వాతి కాలంలో దారి తప్పిందని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. సామాజిక న్యాయం అనే రథ చక్రం విరిగి ముక్కలైందని, మనం కలలు కన్న తెలంగాణ సాకారం కాలేదని ఆవేదన చెందారు. ఇసుక దందాల కోసం దళితులను పొట్టనబెట్టుకున్న తీరును, నిరంతరం నిఘా నీడలో ఫోన్ మాట్లాడాలంటే భయపడే పరిస్థితుల్లో బతికామని ఆమె స్వయంగా అంగీకరించారు. ఆనాటి పరిపాలనలో భాగమైనందుకు సిగ్గుపడుతున్నానని, కేవలం క్షమాపణ చెబితే సరిపోదని, ఆ తప్పులను దిద్దుకోవడానికే 'తెలంగాణ రాష్ట్ర సేన' ద్వారా ప్రజల ముందుకు వస్తున్నానని స్పష్టం చేశారు. రాజకీయ అధికారం ఉంటేనే ప్రజలకు సేవ చేసే రాజకీయ ఆత్మ ఉంటుందని ఆమె వివరించారు.

### వైద్యరంగంలో విప్లవం..
## ఉచిత ఆరోగ్య భరోసా

ప్రజారోగ్యం విషయంలో తెలంగాణ రాష్ట్ర సేన సరికొత్త భరోసా ఇచ్చింది. ఎంత పెద్ద రోగం వచ్చినా సరే రూపాయి ఖర్చు లేకుండా ఉచిత వైద్యం అందిస్తామని కవిత ప్రకటించారు. పేదవారు వైద్యం కోసం ఆస్తులు అమ్ముకునే పరిస్థితి రాకూడదని, ప్రభుత్వమే అన్ని రకాల వైద్య ఖర్చులను భరిస్తుందని తెలిపారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తే తెలంగాణ బిడ్డలే కష్టపడి సంపాదించి భవిష్యత్తులో ప్రభుత్వానికి తిరిగి ఇస్తారని ఆమె పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణమే తమ పార్టీ ప్రధాన ఆశయమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**పాంచజన్యం** — కవిత ఇచ్చిన ఐదు హామీలు ఇవే..

| ఉచిత విద్య | ఉచిత వైద్యం | రైతును రాజు చేయడం | యవతకు ఉపాధి | సామాజిక న్యాయం |
|---|---|---|---|---|

## ఆరంభం అదిరింది

కవిత అద్భుత రాజకీయ చదరంగం 2లో

### ఎమ్మెల్సీల నియామకాలకు
## గవర్నర్ ఆమోదం

- కోదండరాం, అజారుద్దీన్ ఎమ్మెల్సీ ఫైలుపై సంతకం
- గడువులోపు ఎమ్మెల్సీగా అజారుద్దీన్



**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎమ్మెల్సీ నియామకాల ఫైలుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గవర్నర్ కోటా కింద మహమ్మద్ అజారుద్దీన్ మరియు ప్రొఫెసర్ ఎం. కోదండరాంల అభ్యర్థిత్వాలను గవర్నర్ శివ్ ప్రతాప్ అధికారికంగా ఆమోదించారు. ఈ మేరకు సంబంధిత ఫైలుపై గవర్నర్ శనివారం మధ్యాహ్నం సంతకం చేయడంతో ప్రభుత్వం ఊపిరి పీల్చుకుంది. ఈ నియామకాలతో రాష్ట్ర శాసన మండలిలో ఖాళీగా ఉన్న కీలక స్థానాలు భర్తీ కావడమే కాకుండా, ప్రభుత్వానికి ఎదురవుతున్న కొన్ని రాజ్యాంగపరమైన ఇబ్బందులు కూడా తొలగిపోయాయి. రాష్ట్ర మంత్రివర్గంలో సభ్యుడిగా ఉన్న మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్‌కు ఈ నిర్ణయం భారీ ఊరటనిచ్చింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం, మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వ్యక్తి ఆరు నెలల లోపు శాసనసభ లేదా శాసన మండలిలో సభ్యుడిగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. అజారుద్దీన్ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఈ నెల 30వ తేదీ నాటికి సరిగ్గా ఆరు నెలలు పూర్తి కానున్నాయి. ఒకవేళ ఈ గడువులోగా ఆయన ఎమ్మెల్సీగా నియమితులు కాకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడేది. గవర్నర్ తాజా ఆమోదంతో ఆ గండం గడిచిపోయినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన సిఫార్సులను గవర్నర్ శివ్ ప్రతాప్ క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఆమోదముద్ర వేశారు.

## తమిళనాడులో విజయ్ ప్రభంజనం?

**ఎన్టీఆర్ రికార్డు బద్దలు కొడతాడా?.. విజయ్ పార్టీకి 38 శాతం ఓట్లు?.. డీఎంకే వైపు మరికొన్ని**



**మహా:** తమిళనాడులో భారీ ఓటింగ్ రాజకీయవర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సరళి ప్రస్తుతం దేశవ్యాప్త చర్చకు దారితీసింది. 85 శాతానికి పైగా నమోదైన రికార్డు స్థాయి ఓటింగ్, దశాబ్దాల ద్రవిడ రాజకీయాల్లో పెను మార్పును సూచిస్తోంది. ఈ భారీ ఓటింగ్ అధికార డీఎంకే పట్ల వ్యతిరేకతనా లేక కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన విజయ్ పట్ల ఆకర్షణనా అన్నది అంచనా వేయడం కష్టంగా మారింది. విజయ్ పార్టీకి ఏకంగా 38 నుండి 40శాతం వరకు ఓట్లు రావొచ్చని, డీఎంకే అలయెన్స్ కు 30 నుండి 32 శాతం, అన్నా డీఎంకేకు 2022 శాతం ఓటర్లు మద్దతుగా ఉండవచ్చని పోలింగ్ అనంతరం పోస్ట్ పోల్ ట్రెండ్స్ చెబుతున్నాయి. ఇదే నిజమైతే దేశ రాజకీయాల్లోనే పెనుసంచలనం కానుంది. సాధారణంగా ఓటింగ్ శాతం భారీగా పెరిగినప్పుడు అది ప్రభుత్వ వ్యతిరేక ఓటు అని భావిస్తారు. ధరల పెరుగుదల, స్థానిక సమస్యలపై ప్రజల్లో ఉన్న అసంతృప్తి వారిని పోలింగ్ కేంద్రాల వైపు నడిపించి ఉండవచ్చని ఒక వాదన.

మిగతా 2లో

02

### అంతరిక్షానికి..
## విక్రమ్-1

- విక్రమ్-1 రాకెట్‌ను ప్రారంభించిన రేవంత్ రెడ్డి
- హైదరాబాద్ నుంచి నింగిలోకి ప్రైవేటు రాకెట్
- ఏరోస్పేస్ రంగంలో తెలంగాణ సరికొత్త చరిత్ర
- స్కైరూట్ రాకెట్ ప్రయోగానికి పచ్చజెండా



# టీఆర్ఎస్



## కొత్త పార్టీ ప్రకటించిన కల్వకుంట్ల కవిత

(మొదటిపేజీ తరువాయి)

ఆనాటి కేసీఆర్ వేరని, ఈనాటి కేసీఆర్ వేరని కవిత వ్యాఖ్యానించారు. నాడు చేనేత కార్మికులు చనిపోతే భిక్షమెత్తి సాయం చేసిన మనిషి, నేడు అధికారం చేతికి వచ్చాక 'మర మనిషి' గా మారిపోయారని ఎద్దేవా చేశారు. గుంటనక్కలు, తోడేళ్ల మధ్య చిక్కుకున్న ఆయనకు ప్రజా సమస్యలు కనిపించడం లేదని దుయ్యబట్టారు. కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టుల కోసం లక్షల కోట్లు ఖర్చు చేసినా కేవలం 14 లక్షల ఎకరాలకే నీరు అందడం బాధాకరమని అన్నారు. కష్టమొచ్చినప్పుడు ప్రజల దగ్గరకు వెళ్లాల్సిన కేసీఆర్ , నేషనల్ పార్టీ అంటూ ఇతర రాష్ట్రాలకు వెళ్లడం వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఖమ్మంకూల్చివేతలు చూస్తే గుండె తరుక్కుపోయిందన్నారు. బొగ్గుబాయిలో కార్మికుడు చనిపోతే వెంటనే వెళ్ళిన కేసీఆర్ ఇపుడు లేరని, ఆ సారు రారన్నారు.

### బీజేపీ వైఖరిపై నిప్పులు - బానిస ఎంపీలకు సవాల్

తెలంగాణ అంటేనే బీజేపీకి గిట్టదని, తల్లిని చంపి బిడ్డను తీశారన్న అగ్రనేతల మాటలే దానికి నిదర్శనమని కవిత విమర్శించారు. తెలంగాణ విభజనను భారత్‌పాక్ విభజనతో పోల్చిన ఎంపీలపై బీజేపీలోని 'బానిస ఎంపీలు' ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఏడు మండలాలు ఆంధ్రలో కలిపినా, భద్రాచలం వద్ద ఐదు గ్రామాలను మనకు ఇవ్వకుండా మొండిచేయి చూపినా బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం సిగ్గుచేటన్నారు. బీజేపీ ఎంపీలకు దమ్ముంటే భద్రాచలం వద్ద ఉన్న ఐదు గ్రామాలను తెలంగాణకు తీసుకురావాలని సవాల్ విసిరారు. సామాజిక న్యాయానికి బీజేపీ వ్యతిరేకమని, మహిళా బిల్లు, బీసీ గణనను పక్కన పెట్టడమే దానికి నిదర్శనమని ఆమె ఆరోపించారు.

### కాంగ్రెస్ కర్కోటక పాలన

రాష్ట్రంలో ప్రస్తుతం 'కర్కోటకుడి పాలన' నడుస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వెలుగుమట్లలో పర్మిషన్లు ఉన్న ఇళ్లను కూలగొట్టడం వల్ల ఒక గర్భిణీకి అబార్షన్ కావడం తనను కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల్లో విషాహారం వల్ల విద్యార్థులు చనిపోతున్నా, లాకప్ డెత్‌లు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ మీద బీజేపీ కంటే తామే బలంగా పోరాడుతామని, వచ్చే రెండేళ్లలో అధికారంలోకి రాబోయేది తెలంగాణ రాష్ట్ర సేన పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న పార్టీలన్నీ కుటుంబ పాలన, అవినీతితో నిండిపోయాయని, సామాన్యుల పక్షాన నిలిచేది తమ పార్టీయేనని స్పష్టం చేశారు.

### పాంచజన్యం: ఉచిత విద్య - ఉజ్వల భవిష్యత్తు

పార్టీ అజెండాగా 'పాంచజన్యం' పేరుతో ఐదు ప్రధాన అంశాలను కవిత ప్రకటించారు. అందులో మొదటిది విద్య. బడిని గుడిలా భావిస్తామని, ప్రతి గ్రామంలో పాఠశాల, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివినా సరే, తల్లిదండ్రులపై ఒక్క రూపాయి భారం పడకుండా ప్రాథమిక విద్య నుంచి పీహెచ్‌డీ వరకు ఉచిత విద్యను అందిస్తామని మాటిచ్చారు. విద్యార్థులు గిగ్ వర్కర్లుగా మారుతున్న పరిస్థితిని మారుస్తామని, విద్యా బాధ్యతను 'అమ్మ' ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. విద్యతోనే తెలంగాణ బిడ్డలు ప్రపంచాన్ని ఏలుతారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

### రైతే రాజు - వ్యవసాయానికి అగ్రతాంబూలం

వ్యవసాయ రంగాన్ని మళ్లీ పూర్వవైభవానికి తీసుకువస్తామని, రైతును రాజు చేసే విధంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని కవిత తెలిపారు. 24 గంటల విద్యుత్, సకాలంలో యూరియా పంపిణీతో పాటు రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినా రైతు గర్వంగా తలెత్తుకుని తిరిగేలా చేస్తామని, వారి గౌరవాన్ని పెంచడమే తమ లక్ష్యమని వివరించారు. రైతు సంక్షేమం కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో చూపిస్తామని ఆమె భరోసా ఇచ్చారు.

### ఉపాధి కల్పన - యువతకు ఆర్థిక అండ

యువతకు ఉపాధి కల్పించే విషయంలో తమ ప్రభుత్వం సరికొత్త మార్గాలను ఎంచుకుంటుందని కవిత వివరించారు. కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, స్వంతంగా ఎదగాలనుకునే యువతకు 2 లక్షల నుంచి 20 కోట్ల వరకు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. 'మీ అమ్మ ప్రభుత్వం' నేరుగా యువతకు రుణాలు అందిస్తుందని, వారి ఆలోచనలకు పెట్టుబడి ఇస్తుందని హామీ ఇచ్చారు. యువతపై తనకు పూర్తి నమ్మకం ఉందని, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఆమె పేర్కొన్నారు.

### ఉద్యోగాల జాతర - సూపర్ న్యూమరరీ పోస్టులు

నిరుద్యోగులకు మరియు ఉద్యమకారులకు కవిత తీపి కబురు అందించారు. తెలంగాణ రాష్ట్ర సేన అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే ఒకే నోటిఫికేషన్ ద్వారా 4 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా, తెలంగాణ ఉద్యమం కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారుల కోసం జూన్ 2, 2014 కటాఫ్ తేదీగా లక్ష 'సూపర్ న్యూమరరీ' పోస్టులను క్రియేట్ చేస్తామని సంచలన హామీ ఇచ్చారు. ఉద్యమకారుల వయసు, రక్తం ఈ గడ్డ కోసం ధారబోశారని, వారిని గౌరవించుకోవడం మన బాధ్యతని ఆమె గుర్తుచేశారు. ఆత్మ లేని మరబొమ్మల పాలన పోవాలని, అమ్మతనంతో కూడిన పాలన రావాలని పిలుపునిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

## ఆరంభం అదిరింది

### కవిత అద్భుత రాజకీయ చదరంగం

**హైదరాబాద్ మహా:** నూతనపార్టీ ఆరంభంతో.. కవిత తెలుగురాష్ట్రాల్లో పెద్ద చర్చకు తెరతీశారు. తెలంగాణ కంటే ఏపీలో, విదేశాల్లో కవిత పార్టీ ప్రకంపనలు, చర్చోపచర్చలు అధికంగా ఉండడం విశేషం. వేదిక, ఎన్నుకున్న అంశాలు, ప్రసంగం, పార్టీ రంగులు అన్నీ ఎంతో కసరత్తు చేసి సుదీర్ఘవిజన్ తో ఎన్నుకున్నట్లుగా కనబడుతోంది. తెలంగాణ రాజకీయ యవనికపై ఒక సంచలనం. మాతృ సంస్థ జాతీయ రాజకీయాల వైపు అడుగులు వేసి 'బీఆర్ఎస్'గా మారిన వేళ, క్షేత్రస్థాయిలో ఏర్పడిన అస్తిత్వ శూన్యతను పూడ్చేందుకు కల్వకుంట్ల కవిత గారు ఒక అద్భుతమైన 'రాజకీయ చదరంగం' ఆడారు. అదే — తెలంగాణ రాష్ట్ర సేన. రాజకీయాల్లో 'పేరు' కేవలం పిలుపు కాదు, అది ఒక బ్రాండ్. పాత 'సమితి' స్థానంలో సేనను చేర్చి, అవే మూడు అక్షరాలను పునరుద్ధరించడం వెనుక ఆమె 'కార్యాచరణ కౌశలం' స్పష్టంగా కనిపిస్తోంది. చివరినిమిషం దాకా సస్పెన్స్ కొనసాగించడం, టీఆర్ఎస్ ను పేరుగా ప్రకటించి బీఆర్ఎస్ నేతల మైండ్ బ్లాక్ చేసింది. బీఆర్ఎస్ కు, కేసీఆర్ కు అతిపెద్ద సవాల్ విసిరింది. ఎన్నికల సంఘం నిబంధనల్లోని సూక్ష్మ లొసుగులను నిశితంగా పరిశీలించి, పబ్లిక్ డొమైన్‌లో ఉన్న పాత అస్తిత్వాన్ని అందిపుచ్చుకోవడం ఆమె 'మేధోపరమైన పరిణతికి నిదర్శనం. చట్టబద్ధంగా, సాంకేతికంగా ఎదురులేని రీతిలో ఈ సేన'ను తీర్చిదిద్దడం రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. తెలంగాణ రాష్ట్ర సేనకు అసోసియేషన్ అనే పదాన్ని కనబడకుండా చిన్నగా చేశారు. ఇది సాంకేతిక వ్యూహంగా కనబడుతోంది. అయితే ఎన్నికల సంఘం నిబంధనలు పూర్తిగా అధ్యయనం చేసే కవిత ఈ వ్యూహానికి వచ్చారు.

**అక్క.. అమ్మగా పరిణతి**

ప్రాంతీయ ఆకాంక్షల సారథిగా కవితమ్మ తీసుకున్న ఈ నిర్ణయం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. నిరుద్యోగులు, రైతులు మరియు మహిళలకు ఒక గొంతుకగా, రక్షక కవచంలా 'సేన' నిలుస్తుందనే నమ్మకాన్ని ఆమె కలిగించారు. "మీ పాత టీఆర్ఎస్ మళ్ళీ వచ్చింది" అనే నినాదం ఇప్పుడు ఊరూరా మారుమోగించనుంది.

## పూసుకున్నోళ్ళకు పూసుకున్నంత

### బర్నాల్ ఫొటో షేర్ చేసిన టీఆర్ఎస్

**అంతకుముందు ఒరిజినల్ ఒరిజినలే అంటూ బీఆర్ఎస్ కోల్ గేట్ ఫొటో పోస్ట్**




**హైదరాబాద్, మహా:** కవిత స్థాపించిన 'తెలంగాణ రాష్ట్ర సేన' (టీఆర్ఎస్) పార్టీ 'ఎక్స్'లో ఖాతాను తెరిచింది. తాజాగా ఆ పార్టీ చేసిన పోస్టు ఆసక్తికరంగా మారింది. "పూసుకున్నోళ్లకు పూసుకున్నంత" అంటూ భారీ ట్రక్కులలో బర్నాల్ ఉన్నట్లుగా ఉన్న ఫొటోను సామాజిక మాధ్యమం వేదికగా పంచుకుంది. తమ పార్టీని, పార్టీ పేరును చూసి రగిలిపోయేవారికి బర్నాల్ అన్నట్లుగా ఈ ఫొటోను షేర్ చేసింది. అంతకుముందు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తన అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా ఆసక్తికర ట్వీట్ చేసింది. "ఒరిజినల్ ఎప్పటికీ ఒరిజినలే" అంటూ అసలైన కోల్గేట్ పేస్టును, డూప్లికేట్ పేస్టును (కూల్‌గేట్ పేస్టు), అలాగే ఒరిజినల్ బిస్లరీ వాటర్ బాటిల్, డూప్లికేట్ వాటర్ బాటిల్‌ను (బ్రిస్లీ వాటర్ బాటిల్) బీఆర్ఎస్ పోస్టు చేసింది. కల్వకుంట్ల కవిత మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో 'తెలంగాణ రాష్ట్ర సేన' పార్టీని ప్రకటించారు. పాతికేళ్ల క్రితం కేసీఆర్ స్థాపించిన 'టీఆర్ఎస్' పేరు వచ్చేలా కవిత తన పార్టీ పేరును ప్రకటించిన నేపథ్యంలో బీఆర్ఎస్ ఒరిజినల్ ఒరిజినలే అని చేసిన ట్వీట్ చర్చకు దారి తీసింది. ఇప్పుడు కవిత టీఆర్ఎస్ పార్టీ బర్నాల్ ఫొటోను ట్వీట్ చేయడం ఆసక్తికరంగా మారింది.

## ఆస్తి గొడవల వల్లే కొత్త పార్టీ

- కేసీఆర్ కుటుంబంపై సీబీఐ విచారణ జరగాలి
- మంత్రి వివేక్ వెంకటస్వామి డిమాండ్

**హైదరాబాద్, మహా:** కల్వకుంట్ల కుటుంబంలో ఆస్తి గొడవలు ముదిరాయని, దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించి సీబీఐ విచారణ జరిపించాలని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కవిత కొత్త పార్టీ వెనుక ఉన్న అసలు కారణాలను విశ్లేషించారు. కల్వకుంట్ల కుటుంబంలో అంతర్గత కలహాలు రోడ్డున పడ్డాయని వివేక్ విమర్శించారు. "కల్వకుంట్ల కుటుంబంలో తీవ్రమైన ఆస్తి గొడవలు జరుగుతున్నాయి. ఆ వివాదాల కారణంగానే కవిత ఇంటి నుంచి బయటకు వచ్చి కొత్త పార్టీని ప్రకటించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సంపాదించిన ఆస్తుల పంపకాల్లో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత మధ్య విభేదాలు తలెత్తాయి" అని ఆయన ఆరోపించారు.

## తమిళనాడులో విజయ్ ప్రభంజనం?



(మొదటిపేజీ తరువాయి)

అయితే, డీఎంకే మాత్రం ఇది తమ సంక్షేమ పథకాలకు లభించిన అనుకూల ఓటు అని ధీమా వ్యక్తం చేస్తోంది. కానీ, ఈసారి ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొనడం వల్ల, గతంలో చీలిపోయిన ఓట్లు ఇప్పుడు ఒక నిర్దిష్టమైన దిశలో పడ్డాయా అన్నది ఆసక్తికరంగా మారింది. కొన్ని నియోజకవర్గాల్లో ప్రధాన ద్రవిడ పార్టీల అభ్యర్థుల కంటే విజయ్ పార్టీ అభ్యర్థులకే ఎక్కువ ఆదరణ లభించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కావేరీ డెల్టా , దక్షిణ జిల్లాల్లో ఓటర్ల ఉత్సాహం చూస్తుంటే, పాత నేతలకు పట్టం కట్టే సంప్రదాయానికి కాలం చెల్లిందన్న సంకేతాలు అందుతున్నాయి. మొత్తానికి, తమిళనాడులో నమోదైన ఈ చారిత్రాత్మక పోలింగ్ శాతం అటు డీఎంకేఅన్నాడీఎంకే కూటములను ఆందోళనలో పడేయగా, టీవీకే శ్రేణుల్లో మాత్రం ఆశలు రేకెత్తిస్తోంది.

### డీఎంకు కూడా ఛాన్స్

టీవీకే చీఫ్ విజయ్ సీఎం కావొచ్చని కొన్ని ట్రెండ్స్ చెబుతుంటే, డీఎంకే అధికారంలోకి వస్తుందని.. అవసరమైన మెజారిటీ సాధిస్తుందని మరికొందరు అంచనా వేస్తున్నారు. డీఎంకే అధికారంలోకి వస్తుందనే వారు టీవీకే 20 సీట్లవరకు సాధిస్తుందని విశ్లేషిస్తున్నారు. ఓట్ షేర్ మాత్రం భారీగా రానుందని, అందరూ ఊహించిన ఓట్ షేర్ ను మించి సాధిస్తుందని చెబుతున్నారు.

## తెలంగాణకు ప్రధాని మోదీ

### మే 9న రాక.. అభివృద్ధి పనులకు శ్రీకారం

**హైదరాబాద్, మహా:** భారత ప్రధాని నరేంద్ర మోదీ మే 9, న తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే మోదీ తెలంగాణను ఎంచుకోవడం వెనుక బలమైన రాజకీయ వ్యూహం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పర్యటన ద్వారా అటు అభివృద్ధి మంత్రాన్ని పఠిస్తూనే, ఇటు తెలంగాణలో భారతీయ జనతా పార్టీ క్యాడర్‌లో నూతనోత్తేజాన్ని నింపాలని అధిష్ఠానం భావిస్తోంది.

**ఎంఎంటీఎస్ ఫేజ్-2 జాతికి అంకితం**

ఈ పర్యటనలో అత్యంత కీలకమైన అంశం ఎంతో కాలంగా హైదరాబాద్ వాసులు ఎదురుచూస్తున్న ఎంఎంటీఎస్ ఫేజ్ 2 ప్రాజెక్టును ప్రధాని ప్రారంభించనున్నారు. నగరం నలుమూలల రవాణా వ్యవస్థను సులభతరం చేసే ఈ ప్రాజెక్టు అందుబాటులోకి రావడం వల్ల వేలాది మంది ప్రయాణికులకు ఊరట లభించనుంది. దీనితో పాటు, వరంగల్‌లో నూతనంగా నిర్మించిన రైల్వే తయారీ యూనిట్ ను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు.

**బీబీనగర్ ఎయిమ్స్‌లో కొత్త విభాగాల ప్రారంభం**

తెలంగాణ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన బీబీనగర్ ఎయిమ్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పలు స్పెషాలిటీ విభాగాలను మరియు అత్యాధునిక వైద్య పరికరాలను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో అత్యున్నత వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో కేంద్రం పాత్రను ఈ సందర్భంగా మోదీ వివరించనున్నారు. ఎయిమ్స్‌లో సూపర్ స్పెషాలిటీ బ్లాకుల పనుల పురోగతిని కూడా ఆయన సమీక్షించవచ్చు. గ్రామీణ ప్రాంతాలకు సైతం మెరుగైన వైద్యం అందాలనే లక్ష్యంతో చేపట్టిన మరికొన్ని ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలకు కూడా ప్రధాని వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు.

**మౌలిక సదుపాయాల జాతర.. వేల కోట్ల జాతీయ రహదారి ప్రాజెక్టులు**

తెలంగాణ రవాణా ముఖచిత్రాన్ని మార్చే విధంగా పలు జాతీయ రహదారుల విస్తరణ మరియు నిర్మాణ పనులకు ప్రధాని మోదీ భూమిపూజ చేయనున్నారు. ముఖ్యంగా ప్రాంతీయ రింగ్ రోడ్డుకు అనుబంధంగా ఉండే కొన్ని కీలక రహదారి ప్రాజెక్టులు మరియు జాతీయ రహదారుల ఫ్లైఓవర్ల నిర్మాణానికి మోదీ శ్రీకారం చుట్టనున్నారు. రోడ్డు రవాణా సౌకర్యాల మెరుగుదల ద్వారా పారిశ్రామిక రవాణా వేగవంతం అవుతుందని, ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని కేంద్రం భావిస్తోంది. ఈ రహదారి ప్రాజెక్టుల వల్ల హైదరాబాద్ నుంచి ఇతర జిల్లాలకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది.

**పరేడ్ గ్రౌండ్స్‌లో విజయ సంకల్ప సభ**

అభివృద్ధి కార్యక్రమాల అనంతరం సికింద్రాబాద్‌లోని *పరేడ్ గ్రౌండ్స్‌లో* నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. ఈ సభను బీజేపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి సుమారు 5 నుండి 10 లక్షల మందిని తరలించాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత మోదీ చేస్తున్న మొదటి పెద్ద బహిరంగ సభ కావడంతో, ఆయన ప్రసంగంలో రాష్ట్ర, జాతీయ రాజకీయాలకు సంబంధించి కీలక అంశాలు ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై మోదీ ఘాటుగా స్పందించే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## అంతరిక్షానికి.. విక్రమ్-1

**హైదరాబాద్, మహా:** తెలంగాణ గడ్డపై తయారైన రాకెట్ నింగిలోకి ఎగరడం ప్రతి ఒక్కరికి గర్వకారణం.2047 నాటికి ఏరోస్పేస్‌లో మనం ప్రపంచాన్ని శాసించాలి అని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని మామిడిపల్లి వేదికగా అంతరిక్ష రంగంలో తెలంగాణ మరో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ప్రముఖ ఏరోస్పేస్ స్టార్టప్ స్కైరూట్ రూపొందించిన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన విక్రమ్ 1 ఆర్బిటల్ రాకెట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాకెట్ హార్డ్‌వేర్‌ను సీఎం ఆవిష్కరించారు. ఏరోస్పేస్ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలవాలన్న తెలంగాణ ఆకాంక్షకు ఈ ప్రయోగం ఒక బలమైన పునాది అని ముఖ్యమంత్రి కొనియాడారు. జెండా ఊపి ప్రారంభించడంతో ఈ రాకెట్ ఇప్పుడు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రానికి ప్రయోగం కోసం బయలుదేరింది.

### హైదరాబాద్ బ్రాండ్.. దేశపు తొలి ప్రైవేటు గర్వం

దేశ అంతరిక్ష పరిశోధన చరిత్రలో ప్రైవేటు రంగంలో పూర్తిగా రూపొందించి, అభివృద్ధి చేసిన మొట్టమొదటి ఆర్బిటల్ రాకెట్‌గా విక్రమ్ 1 రికార్డు సృష్టించింది. హైదరాబాద్ మామిడిపల్లిలోని జీఎంఆర్ ఏరోస్పేస్ పార్క్‌లో ఉన్న మాక్స్‌క్యూ డిజైన్ ఫెసిలిటీలో దీనిని అత్యంత అత్యాధునిక సాంకేతికతతో నిర్మించారు. 2022లో తన తొలి రాకెట్‌ను ప్రయోగించిన స్కైరూట్, కేవలం రెండేళ్లలోపే ఆర్బిటల్ ప్రయోగ దశకు చేరుకోవడం ఒక అద్భుతమైన విజయమని సీఎం అభినందించారు. ఈ రాకెట్‌ను పూర్తిగా మన హైదరాబాద్‌లోనే రూపొందించడం రాష్ట్రానికే కాకుండా దేశానికే ఎంతో గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.

### 2047 లక్ష్యంగా ఏరోస్పేస్ హబ్‌గా తెలంగాణ

ఏరోస్పేస్ రంగంలో తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే




దేశంలోనే మొదటి స్థానంలో ఉందని, దీనిని మరింత విస్తరించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బోయింగ్, ఎయిర్‌బస్, సాఫ్రాన్ వంటి ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌ను తమ కేంద్రంగా మార్చుకున్నాయని గుర్తుచేశారు. "ఏరోస్పేస్‌ను ఒక కీలక వృద్ధి రంగంగా ప్రభుత్వం పరిగణిస్తోంది. భారత శతాబ్ది వేడుకలు జరుపుకునే 2047 నాటికి తెలంగాణ ఈ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలవాలి" అని సీఎం తన ఆకాంక్షను వెల్లడించారు. దీనికి అవసరమైన పటిష్టమైన విధానాలు, మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు.

### ఇంజనీరింగ్ ఎగుమతుల్లో అసాధారణ వృద్ధి

తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో ఇంజనీరింగ్ రంగానికి ఉన్న ప్రాముఖ్యతను సీఎం రేవంత్ రెడ్డి గణాంకాలతో సహా వివరించారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం, 202324 మరియు 202425 మధ్యకాలంలో ఇంజనీరింగ్ ఎగుమతుల్లో తెలంగాణ 117.9% అత్యధిక వృద్ధిని నమోదు చేసి దేశాన్నే ఆశ్చర్యపరిచింది. ఈ అసాధారణ వృద్ధిలో విమాన విడిభాగాలు మరియు రక్షణ పరికరాల ఎగుమతులు సింహభాగం పోషించాయని ఆయన ప్రస్తావించారు. రాష్ట్రంలో ఉన్న చైతన్యవంతమైన పర్యావరణ వ్యవస్థ వల్లనే స్కైరూట్ వంటి వినూత్న కంపెనీలు ఇంతటి ఘనవిజయాలను సాధించగలుగుతున్నాయని ఆయన విశ్లేషించారు.

### నైపుణ్య శిక్షణే అభివృద్ధికి దిక్సూచి

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రతిభావంతులకు సరైన నైపుణ్య శిక్షణ ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి నొక్కిచెప్పారు. దీనికోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను నెలకొల్పిందని వివరించారు. పాలిటెక్నిక్ కళాశాలలను ఆధునీకరించి, వాటిని ఇండస్ట్రీ 4.0 ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. పాఠ్యప్రణాళిక అంతా పరిశ్రమల అవసరాల ఆధారంగానే ఉంటుందని, దీనివల్ల యువతకు నేరుగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

### స్కైరూట్ - స్కిల్స్ యూనివర్సిటీ భాగస్వామ్యం

ముఖ్యమంత్రి గారు చేసిన ప్రతిపాదనపై స్కైరూట్ ఏరోస్పేస్ సానుకూలంగా స్పందించింది. తమ సంస్థ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత అని స్కైరూట్ సీఈఓ పవన్ కుమార్ చందన పేర్కొన్నారు. వై ఐ ఎస్ యు వంటి ప్రత్యేక విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం కావడం తమకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. మల్లేపల్లిలోని ఏటీసీలను సందర్శించాలన్న సీఎం ఆహ్వానాన్ని ఆయన మన్నిస్తూ, రాబోయే రోజుల్లో ప్రభుత్వం నిర్మించే స్కిల్స్ యూనివర్సిటీతో కలిసి పనిచేయడానికి తమ బృందం సిద్ధంగా ఉందని ప్రకటించారు.

### విక్రమ్-1 రాకెట్ సాంకేతిక విశిష్టతలు

విక్రమ్ 1 ఆర్బిట్ రాకెట్ గురించి సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ రాకెట్ బరువు తక్కువగా ఉన్నప్పటికీ, అత్యంత దృఢమైన కార్బన్ ఫైబర్ నిర్మాణంతో రూపొందించబడింది. ఇది ఒకేసారి బహుళ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి తీసుకువెళ్లే సామర్థ్యం కలిగి ఉండటం దీని ప్రత్యేకత. గతేడాది ముఖ్యమంత్రి దావోస్ పర్యటన సందర్భంగా కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఈ పనులు శరవేగంగా పూర్తి కావడం విశేషం. స్కైరూట్ రూపొందించిన ఈ రాకెట్ తక్కువ ఖర్చుతో కూడిన ఉపగ్రహ ప్రయోగాలకు ప్రపంచవ్యాప్తంగా సరికొత్త మార్గాన్ని చూపనుంది.

### యువ పారిశ్రామికవేత్తలకు లభించిన భరోసా

ఈ కార్యక్రమంలో స్కైరూట్ బృందంతో పాటు గ్రీన్‌కో వ్యవస్థాపకుడు అనిల్ కుమార్ చలమలశెట్టి , సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. యువ పారిశ్రామికవేత్తలు కొత్త ఆవిష్కరణలతో ముందుకు వస్తే ప్రభుత్వం వెన్నుముకగా నిలుస్తుందని ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమైంది. స్కైరూట్ వంటి స్టార్టప్‌లు సాధిస్తున్న విజయాలు తెలంగాణ యువతలో సరికొత్త స్ఫూర్తిని నింపుతున్నాయి. అంతరిక్ష రంగంలో హైదరాబాద్ ఇప్పుడు కేవలం ఐటీ హబ్‌గా మాత్రమే కాకుండా, 'రాకెట్ హబ్'గా కూడా ప్రపంచపటంలో తన ముద్ర వేసుకుంది.

మహా పత్రిక
తెలుగు
ఆదివారం, హైదరాబాద్ | 26-04-2026 | జనరల్ వార్తలు | GENERAL NEWS | WWW.MAHAADAILY.COM


# గ్రామాల్లో ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట


- ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి
- మంచాల మండలంలో కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్లు శంకుస్థాపన
- 180 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల అందజేత



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా (మంచాల):** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజా సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం రోజున మంచాల మండలంలోని ఆగపల్లి కాఫుజ్ ఘాట్, మంచాల, నోముల గ్రామాల్లో పర్యటించిన ఆయన ఒక కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేసి, మండల కేంద్రంలో 180 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు, అనంతరం మంచాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాల్లో సీసీ రోడ్లు డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాల కల్పన కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తద్వారా గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తు అనేక పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, భూపతిగల్ల మహిపాల్, వెదిరే హనుమంత్ రెడ్డి, గుండమోని జయమ్మ, మల్లేష్, వింజమూరు రాంరెడ్డి, బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య, ప్రేమాకర్ రెడ్డి, శిల్పారెడ్డి, మంతని శివ, ఎర్పుల మానస వినయ్, మంచాల ఎమ్మార్వో ప్రసాద్ రావు, ఎంపిడివో బాలశంకర్, ఏసీపీ కేపీవీ రాజు, సీఐ మధు, వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు బాంబు బెదిరింపు మెయిల్..

**బాంబ్ స్క్వాడ్, డాగ్స్ స్క్వాడ్ లతో క్షుణ్ణంగా తనిఖీలు...**



**రాజేంద్రనగర్, మహా :** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయనికి శనివారం బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో ఎయిర్ పోర్ట్ భద్రత బలగాలు అప్రమత్తమయ్యారు.శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ టర్మినల్‌లో బాంబు ఉందని గుర్తు తెలియని వ్యక్తి నుంచి మెయిల్ రావడంతో సిఐఎస్ఎఫ్, పోలీసులు సెక్యూరిటీ అధికారులు వెంటనే బాంబ్ స్క్వాడ్, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది, పోలీసులతో కలిసి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం టర్మినల్ అంత క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా తనిఖీలను కట్టుదిట్టం చేశారు. ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీలు చేసిన అనంతరం లోపలికి అనుమతిస్తున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లోతనిఖీల అనంతరం ఎలాంటి పేలుడు పదార్థం లభించలేదని అధికారులు వెల్లడించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, బెదిరింపు మెయిల్ పంపిన వ్యక్తిని గుర్తించే పనిలో ఎయిర్పోర్ట్ భద్రతా బలగాలు నిమగ్నమయ్యారు.




**జర్నలిస్టు క్రికెట్ లీగ్ లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, మహా : మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోనిఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాస కార్యాలయంలో రాజేంద్రనగర్ జర్నలిస్టులతో కలిసి జర్నలిస్టుల క్రికెట్ లీగ్ లోగోను శనివారం ఆవిష్కరించారు.

## జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం

**ఎన్ యు జె. (ఐ) జాతీయ కార్యవర్గ సమావేశాల పిలుపు**

**తెలంగాణ రైజింగ్ పై జాతీయ ప్రతినిధులకు వివరణ**

**హైదరాబాద్ వేదికగా రెండ్రోజుల సదస్సు విజయవంతం**

**మహా వరంగల్ బ్యూరో;** దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లు, వారి సంక్షేమమే ధ్యేయంగా నేషనల్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐ) జాతీయ కార్యవర్గ సమావేశాలు హైదరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ లోని ఓ ప్రైవేట్ హాల్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. సంస్థ జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ అధ్యక్షతన జరిగిన రెండు రోజుల సదస్సులో జర్నలిస్టుల భద్రత, హక్కుల సాధన పై కీలక తీర్మానాలు చేశారు.తొలిరోజు శ్రామిక జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిసమావేశాల మొదటి రోజు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ గమనాన్ని నిర్దేశించే జర్నలిస్టులను కూడా కార్మిక సంక్షేమ పరిధిలోకి తీసుకువచ్చి, వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భీమా వంటి సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.రెండవ రోజు.... ప్రజాస్వామ్య రక్షణలో జర్నలిస్టుల పాత్ర




**ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

రెండవ రోజు సమావేశాలకు తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై శ్రీకారం చుట్టారు. పాలకులకు, ప్రజలకు మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల పాత్రను ఆయన కొనియాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో పోరాడాల్సిన అవసరం ఉందని, అందుకు తమ ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని స్పష్టం చేశారు.

**తెలంగాణ రైజింగ్ అభివృద్ధి పథంలో నవ రాష్ట్రం**

ఈ సమావేశాలలో ప్రధాన ఆకర్షణగా "తెలంగాణ రైజింగ్" అంశం నిలిచింది. ఈ సెషన్‌లో హాజరైన ప్రభుత్వ ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన జాతీయ స్థాయి జర్నలిస్టులకు తెలంగాణ అభివృద్ధి నమూనాను సమగ్రంగా వివరించారు.

**కీలక తీర్మానాలు**

సమస్త జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ మాట్లాడుతూ.. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు 'జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్' ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వేతన బోర్డుల ఏర్పాటు, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు గుర్తింపు వంటి అంశాల పై తీర్మానాలను ఆమోదించారు. హైదరాబాద్ ఆతిథ్యం, తెలంగాణ అభివృద్ధిని చూసి జాతీయ ప్రతినిధులు అబ్బురపడ్డారు. ఈ సమావేశం జర్నలిస్టుల ఐక్యతకు కొత్త శక్తిని ఇచ్చిందని సురేష్ శర్మ అన్నారు. ఈ రెండు రోజుల సదస్సు తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగొని నేతృత్వంలో జరుగగా సంస్థ ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి దేశంలోని వివిధ రాష్ట్ర పార్టీనిధులు హాజరయ్యారు. కాగా ఈ కార్యక్రమాలలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ, వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఆయూబ్, డెమాక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు వివేక్, సామాజిక వేత్త కరాటే ప్రభాకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశాల్లో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జిల్లాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూమి కొనుగోలు చేయడం చట్ట విరుద్ధం

- భూ వివాదం పై పూర్తి నివేదికను ఎస్సీ,ఎస్టీ కమిషన్ కు సమర్పిస్తాం
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మహా వరంగల్ బ్యూరో;** వరంగల్ జిల్లా గీసుకొండ మండలం సూర్య తండ గ్రామానికి చెందిన అజ్మీర రామ్ దాన్ కుటుంబానికి సంబంధించిన భూమి వివాదం పై పూర్తి స్థాయి నివేదికను ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు సమర్పిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.గీసుకొండ మండలంలోని కొమ్మాల గ్రామ శివారులో ఉన్న అసైన్డ్ భూమికి సంబంధించి కుటుంబ తగాదాల నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు అందడంతో, కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత భూమిని అధికారులు పరిశీలించినట్లు కలెక్టర్ వెల్లడించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూమికి సంబంధించిన అన్ని రికార్డులను సమగ్రంగా పరిశీలించి, ఫిర్యాదుదారులు, కొనుగోలుదారుల వాంగ్మూలాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు.ఈ భూమి ప్రభుత్వ అసైన్డ్ భూమి కావడంతో, ఎవరైనా చట్ట విరుద్ధంగా కొనుగోలు లేదా విక్రయం చేసినట్లు తేలితే, సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే, అక్రమంగా ఇతరులు ఆక్రమణ లేదా కొనుగోలు చేసినట్లు రుజువైతే, ఆ భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ అంశం పై పూర్తి నివేదికను ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు సమర్పించి, కమిషన్ నిర్ణయం ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో సుమ, గీసుకొండ తహసీల్దార్ రియాజుద్దీన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రక్షా భవన్, స్వదార్ గృహాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**సూపర్‌వైజర్ల పనితీరు పై కలెక్టర్ అసంతృప్తి**



**మహా వరంగల్ బ్యూరో ;** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల రక్షా భవన్, స్వదార్ గృహాలను శనివారం సందర్శించారు.ఈ సందర్శనలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి సంబంధిత సిడిపిఓ లు సూపర్‌వైజర్లు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్వధార్ కేంద్రాలను నిర్వహిస్తున్న సూపర్‌వైజర్లు నిర్వహిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రతి సూపర్‌వైజర్ తగిన విధంగా, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శిస్తూ, ప్రభుత్వం సూచించిన సూచికల్లో స్పష్టమైన పురోగతిని నమోదు చేయాలని ఆదేశించారు. కేవలం రికార్డుల పరిమితి కాకుండా, భౌతిక పరిశీలనతో పాటు సేవల నాణ్యత, పిల్లల హాజరు, పోషణ స్థాయి, ప్రీస్కూల్ కార్యకలాపాల అమలు వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.పనితీరులో నిర్లక్ష్యం, లక్ష్యాలు సాధించడంలో వెనుకబడిన కొంతమంది సూపర్‌వైజర్ల పనితీరు పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వారి నుంచి తక్షణ వివరణ కోరారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు.అలాగే, సిడిపిఓ లు తమ ప్రాజెక్టు పరిధిలోని కేంద్రాలకే పరిమితం కాకుండా, ఇతర ప్రాజెక్టుల పరిధిలోని ఎంపిక చేసిన అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి, సేవల అమలు స్థితిగతులపై సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలు బాలల భవిష్యత్తుకు పునాది వంటివని, గర్భిణీ అలాగే బాలింతలకు అందించే పోషణ సేవలు సమయానుసారంగా, నాణ్యతతో అందించాల్సిన బాధ్యత అందరిదీ అని పేర్కొన్నారు. కలెక్టర్ చివరిగా మాట్లాడుతూ, ప్రతి అంగన్‌వాడీ కేంద్రం జిల్లా అభివృద్ధి కి సూచికల ప్రతిబింబించాలని సూపర్‌వైజర్ల తో పాటు సిడిపిఓ లు తమ పర్యవేక్షణను మరింత కట్టుదిట్టంగా నిర్వహించి, తక్కువ పనితీరు కనబరుస్తున్న కేంద్రాలను గుర్తించి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమిష్టి కృషితో వరంగల్ జిల్లాను మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాలలో రాష్ట్ర స్థాయిలో ఆదర్శ జిల్లాగా నిలపాలని పిలుపునిచ్చారు.

## జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం

- ఎన్ యుజె. (ఐ) జాతీయ కార్యవర్గ సమావేశాల పిలుపు
- తెలంగాణ రైజింగ్ పై జాతీయ ప్రతినిధులకు వివరణ
- హైదరాబాద్ వేదికగా రెండ్రోజుల సదస్సు విజయవంతం




**మహా వరంగల్ బ్యూరో;** దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లు, వారి సంక్షేమమే ధ్యేయంగా నేషనల్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐ) జాతీయ కార్యవర్గ సమావేశాలు హైదరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ లోని ఓ ప్రైవేట్ హాల్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. సంస్థ జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ అధ్యక్షతన జరిగిన రెండు రోజుల సదస్సులో జర్నలిస్టుల భద్రత, హక్కుల సాధన పై కీలక తీర్మానాలు చేశారు.తొలిరోజు శ్రామిక జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగాసమావేశాల మొదటి రోజు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ గమనాన్ని నిర్దేశించే జర్నలిస్టులను కూడా కార్మిక సంక్షేమ పరిధిలోకి తీసుకువచ్చి, వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భీమా వంటి సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.

**రెండవ రోజు.... ప్రజాస్వామ్య రక్షణలో జర్నలిస్టుల పాత్ర**

**ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

రెండవ రోజు సమావేశాలకు తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై శ్రీకారం చుట్టారు. పాలకులకు, ప్రజలకు మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల పాత్రను ఆయన కొనియాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో పోరాడాల్సిన అవసరం ఉందని, అందుకు తమ ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని స్పష్టం చేశారు.

**తెలంగాణ రైజింగ్ అభివృద్ధి పథంలో నవ రాష్ట్రం**

ఈ సమావేశాలలో ప్రధాన ఆకర్షణగా "తెలంగాణ రైజింగ్" అంశం నిలిచింది. ఈ సెషన్‌లో హాజరైన ప్రభుత్వ ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన జాతీయ స్థాయి జర్నలిస్టులకు తెలంగాణ అభివృద్ధి నమూనాను సమగ్రంగా వివరించారు.

**కీలక తీర్మానాలు**

సమస్త జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ మాట్లాడుతూ.. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు 'జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్' ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వేతన బోర్డుల ఏర్పాటు, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు గుర్తింపు వంటి అంశాల పై తీర్మానాలను ఆమోదించారు.హైదరాబాద్ ఆతిథ్యం, తెలంగాణ అభివృద్ధిని చూసి జాతీయ ప్రతినిధులు అబ్బురపడ్డారు. ఈ సమావేశం జర్నలిస్టుల ఐక్యతకు కొత్త శక్తిని ఇచ్చిందని సురేష్ శర్మ అన్నారు. ఈ రెండు రోజుల సదస్సు తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగొని నేతృత్వంలో జరుగగా సంస్థ ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి దేశంలోని వివిధ రాష్ట్ర పార్టీనిధులు హాజరయ్యారు. కాగా ఈ కార్యక్రమాలలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ, వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఆయూబ్, డెమాక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు వివేక్, సామాజిక వేత్త కరాటే ప్రభాకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశాల్లో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జిల్లాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో బదిలీల పర్వం

**మల్టీజోన్ -1 పరిధిలో పలువురు ఇన్స్పెక్టర్ల స్థానచలనం**

**మహా వరంగల్ బ్యూరో;** రాష్ట్ర పోలీస్ శాఖలో బదిలీల పర్వం కొనసాగుతోంది. పరిపాలనాపరమైన అవసరాల దృష్ట్యా మల్టీజోన్1 పరిధిలో పనిచేస్తున్న పలువురు సివిల్ ఇన్స్పెక్టర్లకు స్థానచలనం జరిగింది. ఈ క్రమంలో మల్టీజోన్1 ఐజీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ఏప్రిల్ 25, 2026 న అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం కరీంనగర్ సీఎస్బీలో విధులు నిర్వర్తిస్తున్న వీరబత్తిని శ్రీనివాస్ ను కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని హుజూరాబాద్ రూరల్ సర్కిల్ కు బదిలీ చేయగా, అక్కడ పోస్టింగ్ లో ఉన్న పులి వెంకటిని జమ్మికుంట రూరల్ సర్కిల్ కు పంపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో పని చేస్తున్న పొన్నమనేని రంజిత్ రావును రామగుండం కమిషనరేట్ పరిధిలోని సుల్తానాబాద్ సర్కిల్ కు బదిలీ చేసి, అక్కడ ఉన్న గొట్టం సుబ్బారెడ్డిని హైదరాబాద్ లోని మల్టీజోన్1 ఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వరంగల్ కమిషనరేట్ కే చెందిన మరో అధికారి బొల్లం రమేష్ కు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని తిమ్మాపూర్ సర్కిల్ బాధ్యతలు అప్పగించి, ఆ స్థానంలో ఉన్న గడ్డం సదన్ కుమార్ ను ఐజీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఐజీ కార్యాలయంలో పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న సయ్యద్ అఫ్జలుద్దీన్ కు రామగుండం పరిధిలోని గోదావరిఖని 1 టౌన్ పోలీసు స్టేషన్ లో సెకండ్ ఇన్స్పెక్టర్ గా అవకాశం దక్కింది. ఇక నిర్మల్ టౌన్ పీఎస్ కు అటాచ్ అయి సీసీఎస్ లో విధులు నిర్వర్తిస్తున్న బానోతు సమ్మయ్యకు ఏకంగా నిర్మల్ టౌన్ ఎస్హెచ్ఓ గా పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించగా, ఆ పోస్టులో ఉంటూ ఐజీ కార్యాలయానికి అటాచ్ అయిన ముదావత్ నాయుడిని అక్కడే కొనసాగాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. బదిలీ అయిన అధికారులందరినీ వెంటనే రిలీవ్ చేసి కొత్త స్థానాల్లో బాధ్యతలు స్వీకరించేలా ఆయా యూనిట్ల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, వారు రిలీవ్ అయిన తేదీలను వెంటనే తమకు నివేదించాలని ఉన్నతాధికారులు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

## ఆపరేషన్ క్రాక్‌డౌన్ 2.0 ప్రారంభం

- నిందితుల కార్యకలాపాలను గుర్తించడమే లక్ష్యం
- వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్

**మహా వరంగల్ బ్యూరో;** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికా గోయల్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్రవ్యాప్తంగా “ఆపరేషన్ క్రాక్‌డౌన్ 2.0” ప్రారంభించబడింది. సైబర్ నేరాలను అరికట్టేందుకు చేపట్టిన చర్యలలో భాగంగా, 2024 2025 సంవత్సరాల్లో టీజీసిఎస్ పి ద్వారా మొత్తం 3,567 మంది నిందితులు అరెస్టు చేయబడినట్లు గుర్తించబడింది. గతంలో సైబర్ నేరాల్లో పాల్గొన్న ఈ వ్యక్తులు ప్రస్తుతం ఎలాంటి కార్యకలాపాల్లో ఉన్నారో నిర్ధారించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా 480 మందిని ధృవీకరణ కోసం గుర్తించారు. అందులో వరంగల్ కమిషనరేట్‌కు చెందిన 9 మంది ఉన్నారు. వారి స్టేషన్‌వారీ వివరాలు ఇలా ఉన్నాయి: పర్వతగిరి (1), సంగెం (2), సుబేదారి పోలీస్ స్టేషన్ (1), హనుమకొండ (2), నర్సంపేట (1), కాజీపేట్ (1), నర్మెట్ట (1). వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ పర్యవేక్షణలో సీసీపీఎస్ వరంగల్ ఎస్హెచ్ఓ కలకోట గిరి కుమార్ మార్గదర్శకత్వంలో ఆపరేషన్ క్రాక్‌డౌన్ 2.0 సమర్థవంతంగా అమలు చేయబడింది. గుర్తించిన 9 మంది నిందితుల పై సంబంధిత భౌగోళిక లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ల ద్వారా సమగ్రంగా విచారణ జరిపి, వారి ప్రస్తుత కార్యకలాపాలపై సమాచారం సేకరించబడింది. అదేవిధంగా, వారి సోషల్ మీడియా ఖాతాలు, బ్యాంక్ ఖాతా వివరాలు, ప్రభుత్వ గుర్తింపు పత్రాలు, కుటుంబ వివరాల తో పాటు సహచరుల వివరాలను పరిశీలించారు. వారందరికీ భవిష్యత్తులో సైబర్ నేరాలకు పాల్పడవద్దని కఠినంగా హెచ్చరించబడింది. విచారణలో భాగంగా, వారు ప్రస్తుతం ఎటువంటి ఇతర నేరాలలో పాల్గొనకుండా చట్టబద్ధంగా జీవిస్తున్నట్లు గుర్తించబడింది.

**ప్రజలకు సూచన**

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తోంది—డిజిటల్ వేదికలను వినియోగిస్తున్నప్పుడు అప్రమత్తంగా ఉండాలి. సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని ఏవైనా అనుమానాస్పద ఆన్‌లైన్ కార్యకలాపాలు, మోసాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా అధికారిక సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా తెలియజేయాలనన్నారు.

## రెండు కోట్ల15 లక్షలతో అభివృద్ధి పనులు

**ఎమ్మెల్యే రంగారెడ్డి**

- దండుమైలారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- నియోజకవర్గం అభివృద్ధి మా లక్ష్యం: ఎమ్మెల్యే





**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** అభివృద్ధి జోరు.. రూ.2 కోట్ల 15 లక్షలతో, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధిలో మరో చారిత్రాత్మక ఘట్టం నమోదు అయ్యింది.రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో రూ.2 కోట్ల 15 లక్షలతో నెర్రపల్లి, దండుమైలారం, ముక్కునూర్, పోల్కంపల్లి గ్రామాలలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, విద్యా, వైద్యం మౌలిక వసతుల అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారు. ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఇబ్రహీంపట్నం ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ... దండుమైలారంలో ఏర్పాటు చేసిన ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు కావలసిన వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలులో వడ్ల బస్తాల తూకంలో అవకతవకలు జరగవద్దంటూ, రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని సెంటర్ నిర్వాహకులకు హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తమ సంకల్పమని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. భారీ నిధులతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులు మండల రూపురేఖలను మార్చనున్నాయని అన్నారు. ప్రజల ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో మాజీ జెడ్పిటిసి భూపతిగల్ల మహిపాల్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈసీ శేఖర్ మామ, ముత్యాల రాజశేఖర్ రావు, మంకాల దాసు, ఏఎంసి వైస్ చైర్మన్ కర్ణాకర్, డైరెక్టర్లు, ఎంఏఓ విద్యాదరి, విద్యుత్ అధికారి సీతారాం ఇతర సిబ్బంది, ఎసిపి రాజు, సిఐ మహేందర్ రెడ్డి,పలు శాఖల అధికారులు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు, పలు గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ వెటర్నరీ విశ్వవిద్యాలయంలో ప్రపంచ వెటర్నరీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు



**రాజేంద్రనగర్, మహా ;** పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ రాజేంద్రనగర్ విశ్వవిద్యాలయం లోని సైన్స్ కళాశాలలో ప్రపంచ వెటర్నరీ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెల చివరి శనివారం జరుపుకుంటారు. వెటర్నరీ దినోత్సవాన్నికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ డీన్ డా, ఉదయ్ కుమార్, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ డ డా, సతీష్ కుమార్, కళాశాల అసోసియేట్స్ డీన్ ఆర్ ఎం వి ప్రసాద్ పాల్గొన్నారు.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఈ థీమ్ ద్వారా ఆహార భద్రత, ప్రజారోగ్యం, జంతు ఆరోగ్య పరిరక్షణలో వెటర్నరీ వైద్యుల పాత్రను ప్రతిపాదించారు. వెటర్నరీ వైద్యుల ప్రాముఖ్యతను వివరించారు. జంతువుల ఆరోగ్యాన్ని కాపాడడం ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడంలోను మనుషుల ఆరోగ్యాన్ని రక్షించడంలో వెటర్నరీ వైద్యుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫర్స్ డ సతీష్ మాట్లాడుతూ వన్ హెల్త్ అనేది మనుషుల ఆరోగ్యం, జంతువుల ఆరోగ్యం మరియు పర్యావరణ ఆరోగ్యం పరస్పరం అనుసంధానమై ఉన్నాయని తెలియజేసే సమగ్ర దృక్పథం. మనుషుల ఆరోగ్యం జంతువులు ఆరోగ్యంతో మరియు మన చుట్టూ ఉన్న పర్యావరణంతో బలంగా మూడు పడి ఉంటుంది. ఆహారం మరియు ఆరోగ్యానికి సంరక్షకులు వెటర్నరీ వైద్యులు అనే థీమ్ తో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది. వెటర్నరీ వైద్యులు కేవలం జంతువులకు చికిత్స చేయడమే కాకుండా సమాజ ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తారని వెటర్నరీ వ్యవస్థను అభివర్ణించారు.కార్యక్రమంలో కళాశాల విద్యార్థి వ్యవహారాల అధికారి సుజాత సింగ్, కళాశాల ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ అక్రమణులపై కొరడా జులిపించిన టౌన్ ప్లానింగ్ అధికారులు..




**రాజేంద్రనగర్, మహా ;** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ జాగిర్ టిప్పుఖాన్ బ్రిడ్జ్ నుండి ఆరామైసమ్మ దేవాలయం వరకు ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణలపై టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా జూలిపించారు.జిహెచ్ఎంసి, టౌన్ ప్లానింగ్ అధికారి ఏసీపీ శ్రీధర్ ఆధ్వర్యంలో భారీ పోలీసుల బందోబస్తు మధ్య జెసిబి సాయంతో ఆక్రమణకు గురైన ఫుట్ పాత్ లను శనివారం కూల్చివేతలు చేపట్టారు.ఫుట్ పాత్‌లను ఆక్రమించి షెడ్లు, దుకాణాల నిర్మాణాలను తొలగిస్తూ రహదారిపై ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పాదచారుల మార్గాలను సుగమం చేశారు. మరొకసారి వాణిజ్య సముదాయాలు లేదా వ్యాపారులు ఫుట్ పాత్‌లను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఆక్రమణకు గురైన నిర్మాణాలను తక్షణమే తొలగిస్తామని అధికారులు జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు హెచ్చరించారు.

# కవిత తొలి అడుగు సక్సెస్

ఈ వారం రాజకీయ క్షేత్రంలో అనూహ్య మలుపులు, సంచలన ప్రకటనలు ఉత్కంఠను రేకెత్తించాయి. ప్రధానంగా తెలంగాణ రాజకీయాల్లో 'కవిత' కొత్త అడుగు సరికొత్త చర్చకు తెరలేపింది. అధికారం కోసం ఆరాటం ఒకవైపు.. ఉనికిని చాటుకునే పోరాటం మరోవైపు. కవిత ఎంట్రీతో రాష్ట్ర రాజకీయాల్లో పాత లెక్కలు మారి, కొత్త సమీకరణాలు మొదలయ్యాయి. సొంత అజెండాతో, సెన్సేషనల్ పేరుతో కవిత వేసిన అడుగు టీఆర్ఎస్ పాలిటిక్స్‌లో ఎలాంటి భూకంపాన్ని సృష్టించబోతోంది? కవిత ప్రకటన రాగానే బీఆర్ఎస్ ఎందుకు ఎటాక్ లోకి వెళ్ళింది ? తండ్రిని 'మరమనిషి' అని, అన్నను 'అపరిణతి' గల నేత అని ఆమె చేసిన వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు వ్యూహం ఏమిటి? ఎమ్మెల్సీల ఆమోదంతో అజారుద్దీన్ మంత్రి పదవిపై గవర్నర్ సస్పెన్స్ తొలగించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఊరటనివ్వగా, ఒకే వారం మూడు అంశాలు సీఎం రేవంత్ కు కలిసొచ్చాయి. ఆర్టీసీ సమ్మె పరిష్కారంలో ముఖ్యమంత్రి చూపిన చొరవ కార్మికకుటుంబాల ప్రశంసలందుకుంది. తమిళనాట 'తళపతి' విజయ్ రాజకీయ సునామీ మొదలవ్వబోతుందా? బెంగాల్ కోటలో మమతా బెనర్జీ పట్టు నిలుస్తుందా? తేజస్వీ సూర్య వ్యాఖ్యలతో జరిగిన డ్యామేజ్ కంట్రోల్ చేయడానికి టీబీజేపీ పడుతున్న ఇబ్బందులు ఏమిటి?

**- ఏఎన్ఎన్- మహా పత్రిక సీఈవో, ప్రముఖ జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి అందిస్తున్న విశ్లేషణ**


కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

తెలంగాణ రాజకీయ యవనికపై ఈ వారం చోటుచేసుకున్న పరిణామాలు కేవలం ఒక మలుపు మాత్రమే కాదు, ఒక రాజకీయ భూకంపం. ఒకవైపు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ ప్రకటన, మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనాపరమైన విజయాలు.. వెరసి రాష్ట్ర రాజకీయం హాట్ హాట్ గా మారింది. తెలంగాణ రాజకీయాల్లో ఇన్నాళ్లూ నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి ఒక్కసారిగా జ్వాలగా మారింది. కల్వకుంట్ల కవిత తన తండ్రి స్థాపించిన పార్టీ పేరునే స్ఫూర్తిగా తీసుకుని కొత్త పార్టీని ప్రకటించడం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కవిత వేసిన అడుగు కేవలం భావోద్వేగం కాదు, ఒక పక్కా వ్యూహం. పార్టీ పేరులోనే తెలంగాణ సెంటిమెంట్‌ను మళ్ళీ తట్టిలేపారు. తెలంగాణ రాష్ట్రసేనను ఈసీ రిజిస్టర్ చేయకముందే పార్టీని ప్రకటించి, గ్రౌండ్ లెవల్‌లో కేడర్‌ను తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేశారు. ఇది వ్యూహాత్మకం. బీఆర్ఎస్ ను ఆత్మరక్షణలో పడేసే తంత్రం.



### కేసీఆర్ 'మరమనిషి'..

కవిత చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ వర్గాల్లో అగ్నిని రాజేశాయి. "తండ్రిని నిర్ణయాలు తీసుకోలేని 'మరమనిషి' గా, అన్నను పార్టీని నడపలేని 'అపరిణతి' గల నేతగా" ఆమె అభివర్ణించడం వెనుక ఉన్న అసలు వ్యూహం.. పార్టీపై తనకున్న వారసత్వ హక్కును చాటుకోవడమే. ఈ వ్యాఖ్యలు రాగానే బీఆర్ఎస్ శ్రేణులు ఎటాక్ మోడ్‌లోకి వెళ్లడం చూస్తుంటే, ఆమె దెబ్బ సరైన చోటే తగిలిందని అర్థమవుతోంది. కేసీఆర్ సభల ప్రభావం తగ్గేలా కవిత తన 'షో'తో ఆధిపత్యం ప్రదర్శించారు. బీఆర్ఎస్ కు గండికొట్టడం ద్వారా, బీఆర్ఎస్ శ్రేణుల్లో అయోమయం క్రియేట్ చేయడం ద్వారానే తన పార్టీకి ముందుగా బలమైన ఫౌండేషన్ లభిస్తుందన్న అంచనాలో కవిత ఉన్నట్లు కనబడింది. సారు.. రారు అంటూ కేసీఆర్ ఫాంహౌజ్ లో బందీ అయ్యారని, కేటీఆర్ ను సీఎం చేయడం తప్ప ఆయనకు వేరే ఆలోచన లేదని, బీజేపీ తెలంగాణ వ్యతిరేక పార్టీ అని, కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం తానేనని కవిత ఆవిర్భావ సభ ద్వారా చాటారు. కవిత ప్రకంపనలు ఎంతలా ఉన్నాయంటే ఆ పార్టీ నేతలు, క్యాడర్ పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో యాక్టివ్ అయిపోయి.. ఈసీ అనుమతి రాదని కొందరు, నాప్టాల్ తోనూ, షర్మిల ప్రాంతీయపార్టీతో పోల్చి కొందరు, ఒరిజినల్ ఒరిజినలే అంటూ మరికొందరు కామెంట్స్ చేశారు. వీటికి కౌంటర్ గా తెలంగాణ రాష్ట్రసేన బర్నాల్ వెహికిల్స్ ను పోస్ట్ చేసింది. బీఆర్ఎస్ లో కవిత పార్టీ తీవ్ర మంటలు పుట్టిస్తోంది. కిందిస్థాయి వరకు ఇది క్యాడర్ ను కొంత గందరగోళపరిచే అవకాశముంది. అయితే ఓటర్ల యాంగిల్ లో ఫైనల్ గా టీఆర్ఎస్ ప్రచారం కారుపార్టీకే కలిసొచ్చే అంశమన్న విశ్లేషణలూ జరుగుతున్నాయి. కవిత పార్టీకి ఇటీవల కాలంలో తెలంగాణ ప్రాంతంలో ఏ పార్టీ ఆవిర్భావానికి రానంత బజ్ వచ్చింది. రానున్న రోజుల్లో కవిత కార్యాచరణ, నిబద్ధత ఆధారంగా పార్టీ బలం, బలగం, విశ్వసనీయత ఆధారపడి ఉన్నాయి.

### ఏపీలో రాజకీయ వేడి

కూటమి ప్రభుత్వం వర్సెస్ వైసీపీ మధ్య ఏపీలో రాజకీయవేడి కొనసాగుతోంది. ఏపీ కేబినెట్ సమావేశాల్లో వైసీపీ నేతల దాడులు, 'రౌడీ రాజకీయాల'పై తీవ్ర చర్చ జరగ్గా, చంద్రబాబు కిల్లర్ పార్టీ, గొడ్డలి పార్టీ అంటూ వైసీపీపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. మరోవైపు జగన్ మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై విమర్శలు కొనసాగిస్తుండగా, ప్రభుత్వం వాటిని తిప్పికొడుతోంది. వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మళ్లీ క్రియాశీల రాజకీయాల్లోకి రాబోతున్నారని, కొత్త పార్టీ పెట్టే అవకాశం ఉందనే చర్చ ఏపీలో ఆసక్తికరంగా మారింది.

### పొరుగు రాష్ట్రాల రాజకీయ సునామీ

తమిళనాడు: 'తళపతి' విజయ్ తన పార్టీ 'తమిళగ వెట్రి కజగం' ద్వారా 2026 లక్ష్యంగా సునామీ సృష్టించబోతున్నారు. డీఎంకే, ఏఐఏడీఎంకే కోటలను బద్దలు కొట్టేలా యువత ఆయన వైపు మళ్ళినట్లు స్పష్టంగా కనబడుతోంది. ఊహించని రీతిలో విజయ్ కు పోలింగ్ నాడు మద్దతు కనిపించింది. విజయ్ అధికారంలోకి వస్తాడా? డీఎంకే అధికారంలోకి వచ్చి అన్నాడీఎంకే మూడోస్థానంలోకి వెళ్తుందా? అన్న ఉత్కంఠ కలుగుతోంది. 29న ట్రెండ్స్ బయటకు రానుండగా, మే 4న అసలు విజేతలెవరో తేలనుంది.

**బెంగాల్:** మమతా బెనర్జీ తన కోటను కాపాడుకునేందుకు చేస్తున్న పోరాటం ఆసక్తికరంగా మారింది. లోకల్ వర్సెస్ గ్లోబల్ పోరులో దీదీ పట్టు ఎంతవరకు నిలుస్తుందో వేచి చూడాలి. ఓ వైపు మోదీ, మరోవైపు అమిత్ షా అధికారం తమదేనని ధీమా ప్రదర్శిస్తున్నా లోకల్ ట్రెండ్స్ ఆ విధంగా లేవు. బెంగాల్ తొలివిడతలో మమతకు 85 నుండి 90, బీజేపీకి 60 నుండి 65 సీట్లవరకు వచ్చే అవకాశమున్నట్లు కనబడుతోంది. రెండో విడతలోనూ ఇదే తరహా ట్రెండ్ కనబడుతుందన్న విశ్లేషణలున్నాయి. బెంగాల్ కోటను మమత నాలుగోసారి కాపాడుకుంటుందా? కమలం పాగా వేస్తుందా చూడాలి. ఐదురాష్ట్రాల్లో ఒక్క అస్సాం తప్ప బీజేపీకి ఎక్కడా క్లియర్ గా కనిపించడం లేదు. కేరళలో వీడీ సతీషన్ సీఎం కావడం ఖాయమేనని పోస్ట్ పోల్ ట్రెండ్స్ చెబుతున్నాయి. "రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు.. కేవలం సమీకరణాలు మాత్రమే ఉంటాయి. తెలుగురాష్ట్రాలతో జాతీయ రాజకీయాలపై మే 4 ఫలితాలు ప్రభావం చూపనున్నాయి.

## రేవంత్ రెడ్డికి ట్రిపుల్ ధమాకా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ వారం అత్యంత కలిసొచ్చింది. ఒకే వారంలో మూడు కీలక విజయాలు ఆయనను ఊపిరి పీల్చుకునేలా చేశాయి. ఎమ్మెల్సీల ఆమోదంతో అజారుద్దీన్ మంత్రి పదవిపై నెలకొన్న సస్పెన్స్‌ను గవర్నర్ తొలగించడం రేవంత్ వ్యూహానికి దక్కిన విజయం. ఒకేసారి అజరుద్దీన్ కు, ప్రొఫెసర్ కోదండరాంకు కలిసొచ్చింది. అజరుద్దీన్ కు ఎమ్మెల్సీ రాకుంటే మళ్ళీ ప్రమాణస్వీకారం చేయించాల్సివచ్చేది. విస్తరణ చేయాల్సిన అవసరమూ ఏర్పడేది. వీటన్నింటినీ గవర్నర్ నిర్ణయం ద్వారా తొలగించుకుని ఊపిరి పీల్చుకున్నారు. ఆర్టీసీ సమ్మె తీవ్ర ఆందోళనకు గురిచేసినా, ఒక్కసారిగా ఉద్రిక్తతలు రేగినా.. సామరస్యంగా ముగించి, కార్మిక కుటుంబాల మెప్పు పొందడం ద్వారా సీఎం రేవంత్ తన వ్యూహాత్మక చాటుకున్నారు. జగిత్యాల సభ ద్వారా కేసీఆర్ బయటకొచ్చినా, కవిత పార్టీ ఆవిర్భావ సభ ఆ ప్రభావాన్ని తొలగించి సంచలన చర్చకు ఆస్కారమిచ్చింది. ఇక తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు టీ-బీజేపీని ఇరకాటంలో పడేశాయి. ఈ డ్యామేజ్ కంట్రోల్ చేయడానికి బీజేపీ నేతలు పడుతున్న పాట్లు కాంగ్రెస్‌కు రాజకీయంగా వరంగా మారాయి. కవిత ఫ్యాక్టర్ తో బీఆర్ ఎస్, తేజస్వీ సూర్య ఫ్యాక్టర్ తో టీబీజేపీ సతమతమవుతున్నాయి. ఇది రేవంత్ కు కలిసొచ్చే అంశాలు.

> కల్వకుంట్ల కవిత తన తండ్రి స్థాపించిన పార్టీ పేరునే స్ఫూర్తిగా తీసుకుని కొత్త పార్టీని ప్రకటించడం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కవిత వేసిన అడుగు కేవలం భావోద్వేగం కాదు, ఒక పక్కా వ్యూహం. పార్టీ పేరులోనే తెలంగాణ సెంటిమెంట్‌ను మళ్ళీ తట్టిలేపారు. తెలంగాణ రాష్ట్రసేనను ఈసీ రిజిస్టర్ చేయకముందే పార్టీని ప్రకటించి, గ్రౌండ్ లెవల్‌లో కేడర్‌ను తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేశారు. ఇది వ్యూహాత్మకం.

> ఎమ్మెల్సీల ఆమోదంతో అజారుద్దీన్ మంత్రి పదవిపై గవర్నర్ సస్పెన్స్ తొలగించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఊరటనివ్వగా, ఒకే వారం మూడు అంశాలు సీఎం రేవంత్ కు కలిసొచ్చాయి. ఆర్టీసీ సమ్మె పరిష్కారంలో ముఖ్యమంత్రి చూపిన చొరవ కార్మికకుటుంబాల ప్రశంసలందుకుంది.

> బీఆర్ఎస్ లో కవిత పార్టీ తీవ్ర మంటలు పుట్టిస్తోంది. కిందిస్థాయి వరకు ఇది క్యాడర్ ను కొంత గందరగోళపరిచే అవకాశముంది. అయితే ఓటర్ల యాంగిల్ లో ఫైనల్ గా టీఆర్ఎస్ ప్రచారం కారుపార్టీకే కలిసొచ్చే అంశమన్న విశ్లేషణలూ జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో తెలంగాణ ప్రాంతంలో ఏ పార్టీ ఆవిర్భావానికి రానంత బజ్ కవిత పార్టీకి వచ్చింది. రానున్న రోజుల్లో కవిత కార్యాచరణ, నిబద్ధత ఆధారంగా పార్టీ బలం, బలగం, విశ్వసనీయత ఆధారపడి ఉన్నాయి.

> "తండ్రిని నిర్ణయాలు తీసుకోలేని 'మరమనిషి' గా, అన్నను పార్టీని నడపలేని 'అపరిణతి' గల నేతగా" ఆమె అభివర్ణించడం వెనుక ఉన్న అసలు వ్యూహం.. పార్టీపై తనకున్న వారసత్వ హక్కును చాటుకోవడమే. ఈ వ్యాఖ్యలు రాగానే బీఆర్ఎస్ శ్రేణులు ఎటాక్ మోడ్‌లోకి వెళ్లడం చూస్తుంటే, ఆమె దెబ్బ సరైన చోటే తగిలిందని అర్థమవుతోంది.

> ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ వారం అత్యంత కలిసొచ్చింది. ఒకే వారంలో మూడు కీలక విజయాలు ఆయనను ఊపిరి పీల్చుకునేలా చేశాయి. ఎమ్మెల్సీల ఆమోదంతో అజారుద్దీన్ మంత్రి పదవిపై నెలకొన్న సస్పెన్స్‌ను గవర్నర్ తొలగించడం రేవంత్ వ్యూహానికి దక్కిన విజయం. తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు టీ-బీజేపీని ఇరకాటంలో పడేశాయి. ఈ డ్యామేజ్ కంట్రోల్ చేయడానికి బీజేపీ నేతలు పడుతున్న పాట్లు కాంగ్రెస్‌కు రాజకీయంగా వరంగా మారాయి.

# ఆర్టీసీకి జీవం పోసిన మానవీయ సీఎం రేవంత్ రెడ్డి

నాడు గత బీఆర్ఎస్ పాలకులు అసలు ఆర్టీసీ సంస్థనే లేకుండా చేద్దామని కుట్రలు పన్నారు. సంస్థ మనుగడనే ప్రశ్నించారు. బొంద పెడదామని చూశారు. 55 రోజుల పాటు కార్మికులు సమ్మె చేస్తే ఉక్కు పాదం మోపారు. సెల్ఫ్ డిస్మిస్ పేరిట భయభ్రాంతులకు గురి చేశారు. సంస్థను నిర్వీర్యం చేశారు. లాభాల బాటలో పయనిస్తున్న నష్టాల్లో కూరుకు పోయేలా చూశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సంస్థకు నేడు జీవం పోసింది. కార్మికులకు సిబ్బందికి మేమున్నామంటూ భరోసా నింపుతూ ఆర్టీసీ పరిరక్షణకు నడుం బిగించింది. కార్మికుల సమస్యలను పరిష్కరించింది. కార్మికులు సమ్మె బాట పట్టిన వారంతా ఆనందంతో విధుల్లో చేరిపోయారు. ఆర్టీసీ కార్మికుల చిరకాల స్వప్నం ఫలిస్తున్న వేళ.. దశాబ్దాల కల నెరవేరే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడం ద్వారా తమకు మహర్దశ వస్తుందని కార్మికులు భావించారు. కొద్ది రోజుల్లోనే ఈ ప్రక్రియపై ముందడుగు పడింది. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడంతో పాటు కార్మిక సంఘాలకు ఎన్నికలు

### నిర్వహణ 11% పిఆర్సి

చెల్లించేందుకు రేవంత్ రెడ్డి సర్కారు అంగీకరించడం చారిత్రాత్మకం. ఆర్టీసీలో సమ్మె చేపట్టిన రెండు రోజుల వ్యవధిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక నాయకులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించడం సరికొత్త సామాజిక విప్లవానికి నాంది పలికింది. తక్షణం పరిష్కారం అయ్యే వాటికి మార్గం చూపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సీనియర్ అధికారులు దాదాపు కార్మిక సంఘాల నేతలతో 15 గంటలపాటు చర్చలు సాగించారు. 28 అంశాలను ఆమోదించడంతో చర్చలు ఫలించాయి. మంత్రుల బృందం సమస్యలను పరిష్కరించింది. దీంతో కార్మికులు సమ్మెను విరమించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పునర్జీవం పోసుకుంది. అప్పటినుంచి ఆర్టీసీ పరిరక్షణకు అనేక మహత్తరమైన కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగుతోంది. ఒకప్పుడు ఆర్థిక ఇబ్బందులు, సమ్మెలతో సతమతమైన ఆర్టీసీని మళ్లీ పట్టాలెక్కిస్తూ—ఉద్యోగుల సంక్షేమానికి భరోసా కల్పిస్తోంది. దీంతోపాటు ప్రయాణికులకు భద్రతా-సౌకర్యాలను కల్పిస్తూ, సంస్థ పరిరక్షణకు అనేక సంస్కరణలను తీసుకొచ్చింది. "ప్రజా రవాణా ప్రజల హక్కు" అనే భావనతో ఆర్టీసీని సామాజిక బాధ్యతతో కూడిన సేవా సంస్థగా తీర్చిదిద్దే దిశగా రేవంత్ రెడ్డి సర్కారు ముందడుగు వేస్తున్నది. తాజాగా రేవంత్ రెడ్డి సర్కార్ ఆర్టీసీ ఉద్యోగులకు ఒక పెద్ద భరోసానిచ్చింది. మానవీయ కోణంలో సమస్యల పరిష్కారానికి చొరవ చూపింది. సంస్థ మనుగడ పరిరక్షణతో పాటు ఉద్యోగులు కార్మికులు వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యుల పరిస్థితిని అర్థం చేసుకొని ఆర్టీసీ సమస్యల పట్ల సానుకూలంగా వ్యవహరించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి అనేక మహత్తర కార్యక్రమాలు చేపడుతున్నారు. దేశంలోనే తెలంగాణ ఆర్టీసీని ప్రగతి పథనా నిలబెడుతున్నారు. వినూత్న కార్యక్రమాలతో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారు.

### ప్రభుత్వం అంగీకారం తెలిపిన అంశాలు..

మొత్తం మీద సమ్మెతో దశాబ్దాల విలీన సమస్యకు పరిష్కారం లభించింది. ఇంకా అనేక సమస్యలకు పరిష్కార మార్గం లభించింది. మొత్తం 28 అంశాలకు సంబంధించి ప్రభుత్వం అంగీకారం తెలిపింది. గత బిఆర్ఎస్ పాలకులు ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేశారన్నది బహిరంగ సత్యం. సంస్థను బొంద పెట్టాలని చూశారు. 2019 సంవత్సరంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె నిర్వహించారు. అప్పట్లో ఆ సమ్మె పెను సంచలనం కలిగించింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సమ్మె పట్ల కఠినంగా వ్యవహరించారు. సమ్మె ప్రారంభమైన రెండో రోజు విధుల్లో చేరని సుమారు దాదాపు 48 వేలమంది కార్మికులకు షాకిచ్చారు. సెల్ఫ్ డిస్మిస్ అంటూ ప్రకటించి సంచలనం సృష్టించారు. కార్మికులతో చర్చలే లేవు. యూనియన్లకు అసలు గుర్తింపు లేదని ప్రకటించారు. దీంతో కార్మిక వర్గాల్లో అభద్రత భావాన్ని పెంచాయి. 55 రోజులపాటు సమ్మె కొనసాగించిన కాలంలో కొంతమంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు కొంతమంది గుండెపోటుతో మరణించడం తీవ్ర విశాలాన్ని నింపింది. కార్మికుల కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి తలెత్తింది. నాటి టిఆర్ఎస్ పాలకులు తమ పట్ల ఆ మానవీయంగా వ్యవహరించారని ఇప్పటికి ఆర్టీసీ కార్మికులు గుర్తు చేస్తుంటారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులు సమ్మె చేపట్టిన రెండు రోజులకే వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి డిమాండ్లన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. 11 శాతం కార్మికులకు ఫిట్ మెంట్ ఇవ్వడానికి అంగీకరించింది. ఒక్కో కార్మికుడికి 50,000 జీతం వస్తున్న ఇంకా పెంచాలని అడగడంలో అర్థం లేదని కెసిఆర్ కార్మికులనే బెదిరించారు. నాడు బీఆర్ఎస్ హాయంలో సమ్మె సందర్భంగా దాదాపు 33 మంది కార్మికులు చనిపోతే వారికి ఎటువంటి పరిహారం అందించలేకపోయింది. కనీసం వారిని ఆదుకోలేక పోయింది. ప్రస్తుతంఆర్టీసీ కార్మికుల సమ్మెను రాజకీయంగా వాడుకోవాలని చూసినా ప్రతిపక్షాలకు సీన్ రివర్స్ అయింది. వారి వలలో పడకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంది. దురదృష్టవశాత్తు ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి చెందడం బాధాకరం. కార్మికులు సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలి తప్ప అలాంటి ప్రయత్నాలు చేయడం సరైన విధానం కాదు.



### ఆర్టీసీ మహర్దశకు ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు..

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నష్టాల్లో కూరుకుపోయిన రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను గాడిలో పెడుతున్నది. ఆర్టీసీ అభివృద్ధి సంక్షేమానికి చర్యలు తీసుకుంటుంది. అనేక మహత్తర కార్యక్రమాలు చేపడుతూనే ఉంది. ప్రభుత్వం ఏర్పడగానే గతంలో పెండింగ్లో ఉన్న 2017 పిఆర్సి క్లియర్ చేసింది. పెండింగ్ డిఏలు లేకుండా క్లియర్ చేసింది ప్రభుత్వం. దీంతోపాటు 2013 పెండింగ్ బాండ్స్ క్లియర్ చేసింది. 1205 కోట్లు ఉన్న పీఎఫ్ బకాయిలను 600 కోట్లకు తగ్గించింది. సిసిఎస్ బకాయిలు 690 కోట్లు ఉండగా 300 కోట్లకు తగ్గించింది. ఇవే కాకుండా నెలవారీ పీఎఫ్, సిసిఎస్ కి ప్రభుత్వం 75 కోట్లు చెల్లిస్తున్నది. ఇటీవల ప్రభుత్వం కార్మికులకు పెండింగ్ డిఏను ప్రభుత్వం పెంచింది. 2.1 శాతం డిఏతో సవరించిన డిఎ 52.8 శాతానికి చేరింది. ఆర్టీసీ ఉద్యోగులపై అదనపు భారం పడకుండా ఉండేందుకు 4,538 ఉద్యోగాల నియామకం త్వరలో చేపట్టనుంది. సుదీర్ఘకాలం ఎదురుచూస్తున్న 1134 మందికి కారుణ్య నియామకాలు కింద ఉద్యోగాలు కల్పించింది. 2978 బస్సులను కొత్తగా ప్రవేశపెట్టింది. ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల వల్ల 90 డిపోలు లాభాల బాటలో పయనిస్తున్నాయి. దీంతోపాటు గత ప్రభుత్వంలో వివిధ కారణాలతో శాశ్వతంగా సర్వీస్ నుండి రిమూవ్ అయిన వారిలో ఇప్పటివరకు దాదాపు 250 మందిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకున్నది కాంగ్రెస్ సర్కార్. ప్రతిరోజు 10,000 బస్సులు 35 లక్షల కిలోమీటర్లు తిరుగుతున్నాయి. 65 లక్షల మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చుతున్నాయి. ఇంతటి ఘన చరిత్ర తెలంగాణ ఆర్టీసీకి ఉంది. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం పెద్దపీట వేస్తున్నది. సంస్థ బలోపేతానికి కృషి చేస్తున్నది. ప్రయాణికులకు మరింత మెరుగైన సదుపాయాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది సర్కారు. రెండున్నర సంవత్సరాల కాలంలో మహాలక్ష్మి పథకం కింద మహిళలు 300 కోట్ల ఉచిత ప్రయాణాలు సాగించారు. ఇందులో దాదాపు పదివేల కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారు. ప్రభుత్వం 600 అద్దె బస్సులకు మహిళలను యజమానులను చేసింది. నెల నెల వస్తున్న అద్దెతో వారి అర్థికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నది. ప్రతినెలా ప్రభుత్వం 300 కోట్ల నుంచి 400 కోట్ల వరకు ఆర్టీసీకి చెల్లిస్తున్నది. ఆర్టీసీ సంస్థ మహర్దశకు పునర్జీవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ చారిత్రాత్మకం. ఫలితంగా దేశంలోనే తెలంగాణ ఆర్టీసీకి మంచి రోజులు వచ్చాయి. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెంది ఉన్నత స్థితికి చేరుకోవాలని కోరుకుందాం. కార్మికులు ఉద్యోగులతో పాటు ప్రజలు ఈ సంస్థను కాపాడు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన బాధ్యత కర్తవ్యం.. మాయమాటలు నమ్మి మోసపోవద్దు.

**- గొట్టిముక్కుల బ్రహ్మాచారి**
సీనియర్ జర్నలిస్ట్ . 9441884389

# ఎల్ఐసి ఏజెంట్ల హక్కుల కోసం పోరాటం అవసరం

## లియాఫి 1964 వరంగల్ డివిజన్ కార్యవర్గ సమావేశంలో నేతల పిలుపు




**మహా వరంగల్ బ్యూరో;** భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫి) 1964 వరంగల్ డివిజన్ కార్యవర్గ సమావేశం శనివారం నగరం లోని శంభునిపేట లో గల వారాహి కన్వెన్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రస్తావించారు. ఏజెంట్ల హక్కుల సాధన కోసం పోరాటం చేయడంలో ఎలాంటి వెనుకడుగు వేయ కూడదని ఆయన పిలుపునిచ్చారు. అఖిల భారత లియాఫి కార్యవర్గ సభ్యుడు వై.వి. కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి ఏజెంట్ తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటూనే హక్కుల పరిరక్షణ కోసం కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ సమావేశం ద్వారా ఏజెంట్ల ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం సమష్టిగా కృషి చేయాలని నేతలు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, కోశాధికారి ప్రభాకర్, ఉపాధ్యక్షులు గుండు సదానందం, పొలిటికల్ యాక్షన్ కమిటీ చైర్మన్ వెంకటనారాయణ, గౌరవ అధ్యక్షులు గోపాల్ రావు, బెల్లంకొండ శ్రీనివాస్, డివిజన్ రెసిడెంట్ సెక్రటరీ పబ్బా రాజా శ్రీనివాసరావు, కూన మొగిలి మరియు 13 బ్రాంచ్‌లకు చెందిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, డివిజన్ మహిళా నాయకురాలు ప్రతిమతో పాటు సుమారు 150 మంది ఏజెంట్లు హాజరయ్యారు.

# ఎంఆర్ఎఫ్ అంకనపల్లి ప్లాంట్ లో సిఐటియు ఘనవిజయం



**సదాశివపేట :మహా :** సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలోని ఎంఆర్ఎఫ్ ఎ పీఎల్ పరిశ్రమలు జరిగిన గుర్తింపు ఎన్నికల్లో బి ఆర్ టి యు సంఘంపై CITYసంఘం భారీ ఘన విజయం సాధించిందని ఈ భారీ ఘనవిజయం ఎంఆర్ఎఫ్ ఏపీఎల్ కార్మికుల యొక్క విజయంగా భావిస్తున్నామని సిఐటియు జిల్లా అధ్యక్షులు యూనియన్ అధ్యక్షులు బి మల్లేష్ అన్నారు. శనివారం జరిగిన ఎన్నికల్లో పరిశ్రమలో మొత్తం 63 ఓట్ల గాను 578 ఓట్లు పోలవగా సిఐటియు సంఘానికి 4 83 బిఆర్టియు సంఘానికి 86 ఓట్లు ఇన్ వ్యాలీడు ఓట్లు ఓట్లు 9 పద్దాయి 397 ఓట్ల మెజార్టీతో భారీ ఘన విజయం బ్రహ్మాండమైన విజయం citu సాధించడం జరిగింది..సిఐటియు సంఘం గెలవడంతో కంపెనీ ముందు కార్మికులు టపాకాయలు కాలుస్తూ సంబరాలు జరుపుకోవడం జరిగిందిఈ సందర్భంగా బి మల్లేశం మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ ఏపీఎల్ పరిశ్రమలో ఇంతటి ఘన విజయం సాధించిన ఎంఆర్ఎఫ్ ఏపీఎల్ కార్మికులకు ఆయన ధన్యవాదములు తెలియజేశారు బి ఆర్ టి యు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ వాళ్లు ఎన్ని అబద్ధ అసత్య ప్రచారాలు నిర్వహించిన కార్మిక సోదరులు నీతి నిజాయితీ గల పోరాడే శక్తి ఉన్న సిఐటి సంఘాన్ని బలపరచడం జరిగింది అన్నారు. భవిష్యత్తులో ఈ పరిశ్రమలో కార్మిక సంక్షేమం కోసం కార్మిక హక్కుల కోసం ఈ గెలిచిన యూనియన్ పని చేస్తుందని ఆయన కార్మికులకు చెప్పారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అతిమాల మాణిక్యం సదాశివపేట క్లస్టర్ కమిటీ నాయకులు మల్లేశం శ్రీనివాస్ వేణుగోపాల్ సందీప్ ఎంఆర్ఎఫ్ ఏపీఎల్ కార్మికులు పాల్గొన్నారు

# లక్ష్మీపురం గ్రామంలో నూతన గృహ నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న పాయం




**బూర్గంపహాడ్ మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో మాజీ పిఏ సీఎస్ ప్రెసిడెంట్ పోతురెడ్డి వెంకటేశ్వర రెడ్డి నూతన గృహ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఎంతో ఆనందదాయకమని తెలిపారు. పోతురెడ్డి వెంకటేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసి, నూతన గృహ నిర్మాణం సాఫల్యవంతంగా పూర్తవాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమంపైనే ప్రధాన ఫోకస్

### మహాసభల్లో తీసుకున్న తీర్మానాలతో ఉద్యమాలు.. తెలంగాణలో రైతు ఉద్యమాలే కీలకం

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్ రావు, తీగల సాగర్

### 93 మందితో రాష్ట్ర కమిటీ ఏర్పాటు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూడు రోజులపాటు జరిగిన తెలంగాణ రైతు సంఘం మూడవ మహాసభలు విజయవంతం అయ్యాయని ఈ మహాసభలలో తీసుకున్న పలు అంశాలు కర్తవ్యాలను రైతు సమస్యలపై భవిష్యత్తులో తెలంగాణలో రైతు ఉద్యమాలు చేసేందుకు తీర్మానం చేయడం జరిగిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పోతినేని సుదర్శన్ రావు, తీగల సాగర్ లు స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో మూడు రోజులపాటు విజయవంతంగా జరిగిన రాష్ట్ర మూడో మహాసభల ముగింపు సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహాసభ తీర్మానాలు, కార్యాచరణ విషయాలను వెల్లడించారు. ఈ మహాసభల్లో రైతాంగానికి సంబంధించిన 30 అంశాలను చర్చించి తీర్మానం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళికను రూపొందించి సక్రమంగా అమలు చేయాలని అవి శాస్త్రీయబద్ధంగా ఉండాలని సూచించారు. అవసరమైన ఎరువులు పురుగు మందులు ఎరువులు వీటికి సంబంధించి సమస్యలు లేకుండా ఉండాలని తెలిపారు. సక్రమంగా సాగునీరు అందించాలన్నారు. ఎరువులు పురుగు మందులు ఇలాంటి అంశాలలో జరుగుతున్న లోపాన్ని సరిచేయాలని సరైన పద్ధతిలో ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి ధరణి చట్టాల్లో గతంలో వచ్చిన సమస్యలే పునరావతం అవుతున్న నేపథ్యంలో వాటిని సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పోడు సాగుదారులకు నాలుగు లక్షల ఎకరాలకు ప్రభుత్వం పట్టాలి ఇచ్చిన ప్పటికి ఇంతవరకు లబ్ధిదారులకు సేద్యం చేసుకోవడానికి వీలు కల్పించడం లేదు. వెంటనే లబ్ధిదారులకు భూమి చూపించి సేద్యం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇతర సౌకర్యాలు కూడా కల్పించాలని కోరారు. ఆ నాలుగు లక్షల ఎకరాల లబ్ధిదారులకు రైతుబంధు అందజేయాలని మహాసభ తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఇంకా పోడు పట్టాలు ఇవ్వాల్సిన అర్హులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని రైతుబంధు అమలు చేసి సహకార రుణాలు అందజేయాలన్నారు. ఈ తీర్మానాలను అమలు చేయడం కోసం రానున్న రోజుల్లో కచ్చితంగా పెద్ద ఎత్తున రైతు ఉద్యమాలు నిర్మించేందుకు తీర్మానాలు చేయడం జరిగింది. అదేవిధంగా దేశవ్యాప్తంగా రైతుల ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందం వలన భారత రైతాంగం గురించి చర్చించడం జరిగిందన్నారు. మూడు రోజుల పాటు జరిగిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ సభలు విజయవంతంగా జరిగాయి. రాబోయే మూడు సంవత్సరాల కాలం పాటు జరిగే పోరాటాలు ఉద్యమాలకు నూతన కమిటీ నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది. 93 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికయింది. 29 మందితో నూతనంగా అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, ఉపాధ్యక్షులతో ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ రాబోయే మూడు సంవత్సరాల కాలంలో రైతన్న ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించనున్నారు.

ఈ మహాసభలు చివరి రోజు భవిష్యత్తులో తక్షణం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేసేందుకు సిద్ధమయ్యారు. మొక్కజొన్న పంటలు చేతికొచ్చిన తరుణంలో కనీసం మద్దతు ధర రూ. 2400లు కేటాయించి వెంటనే కొనుగోలు చేయాలని, నిబంధన లేకుండా పండించిన పంట అంతా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. ఇప్పటికే వరి కోతలు ప్రారంభమైన ప్రాంతాలలో వారి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఈనెల 27వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో కొనుగోలు కేంద్రాలని సందర్శించి అక్కడ జరుగుతున్న అక్రమాలను అవినీతిని ఎండగట్టే విధంగా వినతి పత్రాలు నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రైతు భరోసా ఎకరాకి ఎకరాకి కాకుండా తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.7500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభ కానున్న నేపథ్యంలో ఖరీఫ్ సీజన్ కు కావాల్సిన విత్తనాలు ఎరువులు పురుగుమందులు వాటన్నిటినీ రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. సబ్సిడీ కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశాల మీద రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఈ మహాసభలో కర్తవ్యాలుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మూడు శోభన్, జూలకంటి రంగారెడ్డి, అన్నవరం సత్యనారాయణ, కొక్కెరపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రజానేత పాయం వెంకటేశ్వర్లు



### ముసలమడుగు వేదికగా ఘనంగా గృహప్రవేశ వేడుక

**బూర్గంపహాడ్ మహా :** పినపాక నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణ కార్యక్రమంలో భాగంగా బూర్గంపహాడ్ మండల పరిధిలోని ముసలమడుగు గ్రామపంచాయతీ, సంధిళ్ళ రామాపురంలో అర్హులైన నిరుపేద లబ్ధిదారురాలు పెద్దొజు అనూష నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రజానాయకులు గౌరవనీయులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు హాజరై గృహప్రవేశాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన ఆర్థిక ప్రోత్సాహకంతో నిర్మించుకున్న ఈ నూతన గృహం నిరుపేద కుటుంబానికి సంతోషాన్ని తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.అనంతరం లబ్ధిదారురాలు పెద్దొజు అనూష కుటుంబ సభ్యులకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబం ఆనందంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐటీసీ కర్మాగారంలో వద్ద ముగిసిన 24 గంటల నిరసన దీక్ష

## కార్మికులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన నేతలు



**బూర్గంపహాడ్ మహా** భద్రాచలం ఐటీసీ అడ్మిన్ వద్ద INTUC మిత్రపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన 24 గంటల నిరసన దీక్ష శనివారం ఉదయం 8.30నిలకు విజయవంతంగా ముగిసింది. 14వ వేతన ఒప్పందంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ, మెరుగైన వేతన ఒప్పందాన్ని సాధించడమే లక్ష్యంగా ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలు ఈ పోరాటాన్ని నిర్వహించారు.గత 24 గంటలుగా అడ్మిన్ బ్లాక్ ఎదుట బైఠాయించిన కార్మికులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసిన ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల సీనియర్ కార్మిక నాయకులు ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ఐఎన్టియుసి అధ్యక్షులు గోనే రామారావు గారు మాట్లాడుతూ ఈ నిరసన దీక్షలో గత 24 గంటలుగా మంచినీరు, ఆహారం తీసుకోకుండా కఠినమైన దీక్షతో INTUC ప్రధాన కార్యదర్శి కార్మిక నాయకుడు తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల మండలి సభ్యులు శ్రీ యారం పిచ్చి రెడ్డి గారు దీక్ష నిర్వహించారని. ఈ సందర్భంగా కార్మిక పక్షం నుండి వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారుకార్మికుల చెమటతో లాభాలు గడిస్తున్న యాజమాన్యం, మన న్యాయమైన వేతన ఒప్పందం విషయంలో కాలయాపన చేయడం తగదన్నారు ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి మెరుగైన వేతన పెంపును ప్రకటించని పక్షంలో, రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. అలాగే మాతోపాటు 24 గంటలు దీక్షలో ఉండి మాకు బలాన్ని చేకూర్చిన కార్మిక సోదరులు అందరికీ కూడా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

# రెండు రోజుల ఆర్టీసీ డ్యూటీ చేసి గుండెలు బాదుకుంటున్న నిరుద్యోగ యువతీ యువకులు

### టెన్త్ మెమోలు దగ్గర పెట్టుకుని ఫుట్‌బాల్ ఆడుతున్నట్టుగా వ్యవహరిస్తున్న ఆర్టీసీ యాజమాన్యమ్

**భద్రాచలం మహా :** ఆర్టీసీ సమ్మె సమయంలో తాత్కాలిక కండక్టర్లుగా నియమించుకున్న నిరుద్యోగ యువతీ యువకులు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విధుల్లో చేరే సమయంలో ఒరిజినల్ టెన్త్ మెమోలు తప్పనిసరిగా ఇవ్వాలని ఆర్టీసీ యాజమాన్యం కోరగా, యువతీ యువకులు తమ అసలు సర్టిఫికెట్లను సమర్పించారు.అయితే సమ్మె ముగిసిన తర్వాత తమ టెన్త్ మెమోలను తిరిగి ఇవ్వాలని కోరుతూ పలుమార్లు డిపో అధికారులను సంప్రదించినప్పటికీ ఎలాంటి స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉదయం 6 గంటల నుంచే డిపో వద్ద కూర్చొని తమ సర్టిఫికెట్ల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ, అధికారులు మాత్రం "ఇంకా పది నిమిషాలు... ఇంకా పది నిమిషాలు..." అంటూ కాలయాపన చేస్తున్నారని నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇలా ఒక పూటంతా గడిచిపోయినా తమ మెమోలు తిరిగి అందలేదని వాపోతున్నారు.రెండు రోజుల పాటు డ్యూటీ చేసిన తర్వాత ఇప్పుడు తమ అసలు ధ్రువపత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, ఆర్టీసీ యాజమాన్యం నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆటలాడుతోందని వారు మండిపడుతున్నారు.ఇలాంటి నిర్లక్ష్య ధోరణి ఎందుకు కొనసాగుతోందో అర్థం కావడం లేదని, వెంటనే తమ ఒరిజినల్ టెన్త్ మెమోలను తిరిగి ఇవ్వాలని నిరుద్యోగ యువతీ యువకులు డిమాండ్ చేస్తున్నారు.

# ఏం పాపం చేసావమ్మా..!

- స్మశానంలో వదిలేసిన 6 నెలల పసికందు..
- మణుగూరులో హృదయ విదారక ఘటన..
- స్థానికుల కంటతడి..



**మణుగూరు, మహా :** కన్న ప్రేమకు మించినది ఈ లోకంలో మరేది లేదంటారు. కానీ కొందరి హృదయాల్లో ఆ ప్రేమ ఎందుకో మాయమైపోతున్నట్టుంది. నవమాసాలు మోసి జన్మనిచ్చిన పసికందును కాపాడాల్సిన చేతులే, దానిని నిస్సహాయంగా వదిలివేస్తున్న ఘటనలు సమాజాన్ని కలచివేస్తున్నాయి. అలాంటి ఒక హృదయ విదారక సంఘటన శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో వెలుగు చూసింది. గుట్ట మల్లారం పంచాయతీ పరిధిలోని వైకుంఠధామం స్మశాన వాటికలో శనివారం ఉదయం ఓ ఆరు నెలల పసి పాపను గుర్తుతెలియని వ్యక్తులు వదిలివెళ్లడం కలకలం రేపింది. స్మశాన వాటికలోని బాత్రూమ్‌లో ఒంటరిగా వదిలేసిన ఆ చిన్నారి పరిస్థితి చూసి స్థానికులు కంటతడి పెట్టుకున్నారు. అభం శుభం తెలియని ఆ పసికందు ఏ తల్లి గర్భంలో పెరిగిందో, ఎలాంటి పరిస్థితుల్లో ఇలా వదిలివేయాల్సి వచ్చిందో అన్న ఆలోచన ప్రతి ఒక్కరినీ కలచివేసింది. క్షణికావేశమా..? మోసపోయిన అమాయకురాలా..? ఈ ఘటన వెనుక ఉన్న కారణాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. క్షణికావేశంలో తల్లి తీసుకున్న నిర్ణయమా..? లేక ఎవరైనా మోసం చేసిన దుర్భాగ్య పరిస్థితుల ఫలితమా..? అన్నది తెలియాల్సి ఉంది. అయితే ఏ కారణం ఉన్నా పసికందును ఇలా వదిలివేయడం అమానుషమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మైనారిటీ గురుకులంలో సమ్మర్ క్యాంప్

- విద్యార్థుల నైపుణ్యాలు పరిశీలన
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మహా వరంగల్ బ్యూరో;** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ జిల్లా శంభునిపేట లోని తెలంగాణ మైనారిటీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హైస్కూల్లో శనివారం నిర్వహించిన సమ్మర్ క్యాంప్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవి సెలవుల్లో విద్యార్థులు కేవలం ఆటలకే పరిమితం కాకుండా, వారిలోని సృజనాత్మకత తో పాటు వివిధ నైపుణ్యాలను వెలికితీయడానికి ఈ సమ్మర్ క్యాంపులు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు, కళలు, సాంకేతిక నైపుణ్యాల్లో విద్యార్థులు రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రభుత్వ 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా, సంక్షేమ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యార్థుల సౌకర్యాల విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. క్యాంప్ లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కళాకృతులను, ప్రాజెక్టులను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అందుతున్న వసతులు, భోజన నాణ్యతపై ఆరా తీశారు. మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోళ్ళను మరింత వేగవంతం చేయాలి

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి



**మహా వరంగల్ బ్యూరో;** మక్కల కొనుగోళ్ళ ను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో మక్కల (మొక్కజొన్నల ) కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. మక్కల కొనుగోలు కేంద్రానికి ఎంతమంది రైతులు తమ పంట ఉత్పత్తులను తెచ్చారని, ఇప్పటి వరకు ఎంత కొనుగోలు చేశారని నిర్వాహకులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మక్కలను విక్రయించేందుకు అక్కడ ఉన్న రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ మక్కల కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగాలని సూచించారు. సరిపడ గన్నీ సంచులు కొనుగోలు కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలన్నారు. రైతుల నుంచి మక్కలను కొనుగోలు చేసిన వెంటనే లారీల ద్వారా గోదాముకు తరలించాలన్నారు. టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకూడదని సూచించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ, తహసిల్దార్ ప్రసాద రావు, ఎంపీడీవో విజయ్ కుమార్, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా నియంత్రణ

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**మహా వరంగల్ బ్యూరో;** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎంజీఎం నర్సింగ్ స్కూల్ నుండి ప్రారంభమైన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఎంజీఎం అకాడమిక్ హాల్ లో జరిగిన సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా నియంత్రణ సాధ్యమని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరానికి ప్రకటించిన నినాదం మలేరియాను అంతం చేసే దిశగా కృషి ఇప్పుడు మనం చేయగలం, ఇప్పుడు మనం తప్పక చేయాలి అనే స్ఫూర్తితో 2030 నాటికి మలేరియా రహిత సమాజం సాధనలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.ప్రత్యేకంగా ఆరోగ్య కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది కీటక జనిత వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో యాంటీ లార్వల్ చర్యలు చేపట్టాలని, ప్రజలు వ్యక్తిగత అలాగే పరిసర పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా మలేరియా విభాగం ఏర్పాటు చేసిన అవగాహన ప్రదర్శనశాలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. మలేరియా నివారణపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, జిల్లాలో మలేరియా నివారణకు చేపడుతున్న చర్యలను వివరించారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఒక్క కేసు మాత్రమే నమోదైందని తెలిపారు. వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తుగా నిర్ధారణ పరీక్షల శిబిరాలు నిర్వహించడం ద్వారా ముప్పును అరికట్టగలిగామని చెప్పారు.ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిష్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ, మలేరియా రోగులకు అందిస్తున్న వైద్య సేవలను వివరించారు. జిల్లా మలేరియా అధికారి కే. రజిని మాట్లాడుతూ, మలేరియా లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తూ ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, మలేరియా కార్యాలయ సిబ్బంది, హెల్త్ ఎడ్యుకేటర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాసవి మాత శోభయాత్రకు జిల్లా కలెక్టర్ కు ఆహ్వానం

### కార్పొరేటర్ గండె కల్పన నవీన్ దంపతులు



**మహా వరంగల్ బ్యూరో;** వరంగల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం తో కలిసి వాసవి మాత శోభయాత్ర కమిటీ సభ్యులు 28 వ డివిజన్ కార్పొరేటర్ గండె కల్పన నవీన్ నేతృత్వంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కల్పన నవీన్ దంపతులు శ్రీ వాసవి మాత ఆలయానికి అలాగే వాసవి మాత రథయాత్రలో పాల్గొనాలని కలెక్టర్ ను కోరారు. అనంతరం వారు కలెక్టర్ కు వాసవి మాత చిత్ర పటాన్ని బహుకరించారు. జిల్లా అధ్యక్షుడు పొట్టి శ్రీనివాస్, దాచేపల్లి సీతారామ్, శ్రీ వాసవి మాత రథయాత్ర లో ప్రతి ఒక్క వైశ్యుడు కుటుంబ సమేతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విడియాల నూతన్, మంచాల విజయ్, అరవింద్, తదితరులు కలెక్టర్ ను ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు
- ఘనంగా హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమం



**మహా వరంగల్ బ్యూరో;** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని హనుమాన్ దేవాలయం ఓ సిటి ప్రాంతంలో నిర్వహించిన హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూ ధర్మం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో హిందువుల ఐక్యత, సాంప్రదాయ విలువలు కాపాడుకోవడానికి ఇలాంటి ధర్మ సమ్మేళనాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. యువత హిందూ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, బస్తి వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర కమిటీ రథసారధులు వీరే..



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం క్లబ్లో మూడు రోజులపాటు జరిగిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభలు శనివారంతో విజయవంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా కొత్త రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి, ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, పీ.జంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి, మాదినేని రమేష్, కందాల ప్రమీల, మల్లు నాగార్జున రెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, శెట్టి వెంకన్న,యం.శ్రీనివాస్, తుమ్మల వెంకట్ రెడ్డి, వర్ణ వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శులు..అన్నవరపు సత్యనారాయణ, బొంతు రాంబాబు, శీలం ఫకీరమ్మ, లెల్లెల బాలకృష్ణ, ఉడుత రవీందర్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మాటూరి బాలరాజ్ గౌడ్, ఈసంపల్లి బాబు, వెంకటేష్, డి.బాల్ రెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య, వెంకట్ మావో, దుబ్బాక రాంచందర్, చందు నాయక్,కోశాధికారి మూడ్ శోభన్ ఎన్నికయ్యారు.

### కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో

## 31వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగింపు




బూర్గంపహాడ్ మహా : ఐటీసీ పీఎస్‌పీడీ భద్రాచలం యూనిట్‌లో 13వ వేతన ఒప్పందంలోని పెండింగ్ అంశాల పరిష్కారం, 14వ వేతన ఒప్పందాన్ని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీతో జరిపించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 31వ రోజుకు చేరుకున్నాయి.కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ నిరసన కార్యక్రమంలో కార్మికులు మండే ఎండను సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేవరకు పోరాటం ఆపబోమని కార్మికులు స్పష్టం చేస్తున్నారు.13వ వేతన ఒప్పందానికి సంబంధించిన పెండింగ్ అంశాలను వెంటనే పరిష్కరించడంతో పాటు, 14వ వేతన ఒప్పందంపై అధికార యాజమాన్యం జేఏసీతో చర్చలు జరిపి తగిన నిర్ణయం తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఈ ఉద్యమం కొనసాగుతోందని, యాజమాన్యం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఆర్టీసీ కార్మికుల ఐక్య విజయం..

### శంకర్ గౌడ్ త్యాగానికి అంకితం.. ఆర్టీసీ కార్మిక జేఏసీ నేతలు..



మణుగూరు, మహా : ఆర్టీసీ కార్మికుల ఐక్యతతో సాధించిన విజయాన్ని మణుగూరులో ఘనంగా జరుపుకున్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సహా పలు డిమాండ్ల సాధనకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి చర్యలు చేపట్టిన నేపథ్యంలో, కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయాన్ని శంకర్ గౌడ్ త్యాగానికి అంకితం చేస్తూ, ఆయనకు ఘన నివాళులు అర్పించారు. శనివారం తెల్లవారు జామున మణుగూరు ఆర్టీసీ డిపో ఎదుట జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ అఖిలపక్ష జేఏసీ, కార్మికులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు రాంబాబు, కృష్ణ, పవన్ లు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆందోళనకు మద్దతుగా నిలిచిన రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, కుల సంఘాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. సిపిఐ, సిపిఎం, తెలుగుదేశం, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్, బీసీ సంఘం నాయకులు కార్మికులకు అండగా నిలిచినందుకు జేఏసీ కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మురళి రాంబాబు, కార్మికులు సిద్ధులు, లింగయ్య, ఉపేందర్, రమాదేవి, స్వరూపరాణి, కె.వి.ఆర్.రావు తదితరులు పాల్గొన్నారు.



### తాగునీటి సరఫరాపై

## కమిషనర్ పరిశీలన..

### నీటిని పొదుపుగా వినియోగించాలి..

### : కమిషనర్ ప్రసాద్..

మణుగూరు, మహా : పట్టణంలోని సుందరయ్య నగర్, ఆదర్శ నగర్ ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం, పైపులైన్ల ద్వారా నీటి సరఫరా విధానాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నీటి పంపిణీ, సరఫరా పరిస్థితులను అధికారులతో సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలకు సరిపడా తాగునీటిని అందించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని. అందరూ నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకు మాత్రమే నీటిని వినియోగించి, భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బూర్గంపహాడ్‌లో రేగా కాంతారావుపై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ శ్రేణులు



బూర్గంపహాడ్ మహా : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పై సోషల్ మీడియా వేదికల ద్వారా అసభ్య పదజాలంతో, ఏకవచన సంభోదనతో పోస్టులు పెట్టినట్లు ఆరోపిస్తూ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బూర్గంపహాడ్ కేంద్ర పోలీస్ స్టేషన్‌లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, టీపీసీసీ సోషల్ మీడియా విభాగ ప్రతినిధులు కలిసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి పదవిని అవమానించే విధంగా సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అప్పాయిగూడెం అభివృద్ధికి నిధులివ్వండి

### వైరా ఎమ్మెల్యేకు సర్పంచ్ దండు ప్రవీణ్ వినతి



కారేపల్లి, మహా : కారేపల్లి మండలం ప్రభుత్వ విద్యా సంస్థలకు కేంద్రమైన అప్పాయిగూడెం గ్రామపంచాయతీ అభివ□ద్ధికి నిధులు ఇవ్వాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వినతిపత్రం అందజేశారు. శనివారం వైరా లో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎమ్మెల్యేలను కలిసి సీసీ రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి వసతుల అభివ□ద్ధికి కావల్సిన నిధులు విడుదల చేయాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని సర్పంచ్ దండు ప్రవీణ్ తెలిపారు. అప్పాయిగూడెంను ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దటానికి క□షి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గ్రామస్తులు తోటమల్ల వెంకన్న, కుమ్మరి విష్ణుబాబు తదితరులు ఉన్నారు.

# త్రాగునీటి సరఫరాపై హెల్ప్ లైన్లు ఏర్పాటు చేయాలి

- క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతో నిరంతర నీటి సరఫరా నిర్ధారించాలి
- నాలుగు రోజుల్లో పెండింగ్ త్రాగునీటి సమస్య పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా: వేసవికాలంలో త్రాగునీటి కొరత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో హెల్ప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయం నుండి నిర్వహించిన జూమ్ సమావేశం ద్వారా భద్రాచలం పిఓ రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులతో కలెక్టర్ వేసవిలో త్రాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ బాధ్యత ఎంపీడీవోలదేనని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ అధికారులు ఎంపీడీవోలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామానికి నిరంతర నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి ఎద్దడి ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నీటి వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి మండలం, గ్రామంలో బోర్‌వెల్లు, చేతి పంపులు వంటి ప్రత్యామ్నాయ వనరులను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే చేపట్టాలని స్పష్టం చేశారు. మోటార్లలో లోపాలు తలెత్తినపుడు తక్షణమే మరమ్మతులు చేయడానికి అదనపు మోటార్లు, జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా పరిస్థితిపై ప్రతిరోజూ నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవో, ఎంఆర్ఓ కార్యాలయాల్లో హెల్ప్ లైన్ నంబర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని గ్రామాల్లో చివరి దూర ప్రాంతాలకు కూడా ఎటువంటి అంతరాయం లేకుండా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమస్య తలెత్తిన వెంటనే గరిష్టంగా 24 గంటల్లోపు పరిష్కరించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు ప్రతి వార్డులో ఉదయం నీటి సరఫరా సమయంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మండలాల వారీగా త్రాగునీటి సమస్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ముఖ్యంగా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో గుత్తికొయ హ్యాబిటేషన్లలో సమస్యలు అధికంగా ఉన్నాయని గుర్తించి వాటికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాల్వంచలో 55, చర్లలో 54, దుమ్ముగూడెంలో 55 త్రాగునీటి సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన 99 రోజుల కార్యాచరణలో వాటిని ఎందుకు పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారా..? ఇంకా పనులు పెండింగ్‌లో ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. నిర్లక్ష్యం సహించబోదని స్పష్టం చేస్తూ నాలుగు రోజుల్లోపే అన్ని త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని గట్టిగా ఆదేశించారు. రానున్న మూడు నెలలు అత్యంత కీలకమని ఎక్కడా నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న త్రాగునీటి సమస్యలపై సమగ్ర నివేదికలు సమర్పించి తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# పేదలకు అండగా పోరాడిన నేత ఏలూరి

- కార్యకర్తలను వెన్నంటే నిలిచిన ధీశాలి
- గాంధీనగర్ ఏలూరి వర్ధంతి సభ



కారేపల్లి, మహా: అణచివేతకు గురవుతున్న పేదలకు అండగా ఉండి పోరాడిన నేత అమరజీవి ఏలూరి లక్ష్మీనారాయణ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగుసత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు లు అన్నారు. ఏలూరి లక్ష్మీనారాయణ స్వగ్రామం కారేపల్లి మండలం గాంధీనగర్‌లో శనివారం ఆయన 34వ వర్ధంతిని నిర్వహించారు. ఏలూరి స్తూపానికి నాయకులు పూలమాలలు నివాళ్లు అర్పించారు. పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు కేసగాని రామ్మూర్తి ఎగరవేశారు. ఈసందర్భంగా మండల కమిటీ సభ్యులు కేసగాని ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ పార్టీ అప్పగించిన పనిని తూచతప్పకుండా ఆచరిస్తూ శత్రువుల దాడుల నుండి కార్యకర్తలను కాపాడుతూ వారి వెన్నంటే నిలిచిన ధీశాలి ఏలూరి అని కొనియాడారు. ప్రజలను చైతన్యం చేయటంలో ఏలూరి మించిన వారు లేరని అందుకే వ్యవసాయ కార్మిక సంఘానికి అఖిలభారత నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. బీజేపీ ఏలుబడిలో ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ ప్రతిష్ట మసకబారుతుందన్నారు. స్వతంత్ర విధానం పక్కనపెట్టి అమెరికా తొత్తుగా నిలుస్తుందన్నారు. అధికార పీఠం నిలుపుకోవటానికి కుల,మత, ప్రాంతీయ విభేదాలను సృష్టించటం తప్ప ప్రజలకు, దేశానికి చేసింది ఏమి లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్నారు. చేసిన హామీలు అమలు చేయటంలో వైఫల్యం చెందిందన్నారు. అరకొరగా రుణమాఫీ, రైతు భరోసా, ఆత్మీయ భరోసా అమలు, గ్యాస్ సబ్సీడీ, పంట కొనుగోలు కేంద్రాల తెరవటంలో వైఫల్యం కనిపిస్తుందన్నారు. కొత్తవాగ్ధానాలు ప్రజల ముందుకు తెచ్చి మభ్యపుచ్చాలని చూస్తున్నారన్నారని విమర్శించారు. పేదలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించటమే ఏలూరికి మనమిచ్చే నివాళ్లు అని అన్నారు. 26వ తేదిన ఖమ్మంలో ఏలూరి జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ జరుగుతుందని దానిని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, వైరా డివిజన్ కమిటీ సభ్యులు బానోత్ బన్సీలాల్,కొండబోయిన ఉమావతి, మండల నాయకులు కరపటి సీతారాములు, రేగళ్ల మంగయ్య, ఎండి ఇస్మాయిల్, దాసరి మల్లయ్య, అజ్మీర శోభన్, కల్తీ రామచంద్రు, పండగ కొండయ్య, పోతర్ల నాగేశ్వరరావు, షేక్ సైదులు, ఎనమనగండ్ల రవి, బోజడ్ల గోవిందరావు, తేజావత్ చందర్, పూనెం బాబు, గోవర్ధనగిరి దశరథ, ఎరిపోతు ముత్యాలు, ఈసాల పగడయ్య, అడపా రామనాథం, గుండా వెంకటరెడ్డి వేముల రామ్మూర్తి, బత్తుల శ్రీనివాసరావు, చావా నాగేశ్వరరావు, ఉపేంద్రచారి ఇతరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డిపై.. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు..

- రేగా కాంతారావుపై ఫిర్యాదుల పరంపర..
- కాంగ్రెస్ నేతల ఆగ్రహం..



మణుగూరు, మహా : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేశారని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సబ్‌డివిజన్ వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లలో శనివారం ఫిర్యాదులు చేస్తున్నారు.అశ్వాపురం, మణుగూరు, కరకగూడెం పోలీస్ స్టేషన్లలో ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదులు చేశారు. రేగా చేసిన వ్యాఖ్యలు రాజకీయ మర్యాదలకు విరుద్ధమని, వెంటనే ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మణుగూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరం. ప్రజాస్వామ్యంలో రాజకీయ భేదాలు ఉండొచ్చు కానీ వ్యక్తిగతంగా దూషించడం సహించేది కాదన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి ప్రవర్తనకు పాల్పడకుండా ఉండేలా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఫిర్యాదులు చేసిన వారిలో సబ్ డివిజన్ నాయకులు తరుణ్ రెడ్డి, చైతన్య, ఊస అనిల్ కుమార్, ఓరుగంటి రమేష్, సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల సాకారం..

### గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం..



మణుగూరు, మహా : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం అశోక్ నగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించిన గృహంలో గృహప్రవేశ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై లబ్ధిదారురాలు శామల భాగ్యలక్ష్మి కుటుంబంతో కలిసి కొత్త ఇంటిని పరిశీలించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నిజం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ, ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందించేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ పోలమూరి రాజు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు రహీం పాషా, కోల పిన్ని మానస, కృష్ణవేణి, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, వేముల స్వరూప, కురం రవి, మహిళా నాయకురాలు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


### ప్రతి ఆదివారం గోదావరి నదీ హారతి కార్యక్రమం గురించి భక్తులకు విజ్ఞప్తి



భద్రాచలం మహా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారి సంకల్పంతో భద్రాచలం స్నాన ఘట్టాల వద్ద ప్రతి ఆదివారం గోదావరి నదీ హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమానికి అధికారులు, గ్రామస్తులు, భక్తులు, పురోహితులు, స్వచ్ఛంద సంస్థలు తమ సహకారం అందిస్తున్నారు.అందరి సహకారంతో ఈ మహత్కార్యం ప్రతి ఆదివారం విజయవంతంగా కొనసాగుతోంది. గోదావరి తల్లి ఆశీస్సులు, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి అనుగ్రహం పొందేందుకు ప్రతి ఆదివారం నిర్వహించే ఈ పవిత్ర గోదావరి నదీ హారతి కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొనవలసిందిగా నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రతి ఆదివారం సాయంత్రం 6.00 గంటలకు హారతి కార్యక్రమం ప్రారంభమవుతుంది. కావున గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని కోరుతున్నారు.

# అంబేద్కర్ విగ్రహాల చుట్టూ ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలి

- రాజకీయ పార్టీల తోరణాలు కట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి
- ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా: మహనీయుడు త్యాగధనుడు భారత రాజ్యాంగ సృష్టికర్త భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల చుట్టూ ఉన్నటువంటి ఫ్లెక్సీలను కోర్టింగులను రాజకీయ పార్టీ తోరణాలను తీసివేసి అది మహనీయుల ప్రాంగణంగా పరిరక్షించాలని భవిష్యత్తులో అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో శనివారం కొత్తగూడెం పాల్వంచ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్‌కు తన ఛాంబర్ లో వినతిపత్రం అందజేసి సంఘం తరపున సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ పాత విగ్రహం పక్కన డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహ స్థలానికి శంకుస్థాపన జరిగిన సందర్భంగా ఆ స్థలమంతటిని మహనీయుల ప్రాంగణం అని అభివర్ణించి దాని చుట్టూ ఫెన్సింగ్ వేసి గ్రీనరీని పెంచాలని సూచించారు. అక్కడ పెట్టిన ఫ్లెక్సీ ఓర్డింగ్స్ను బోర్డ్స్ ను మొత్తంగా తీసివేయాలన్నారు. సర్కిల్లో గల అంబేద్కర్ కాంస్య విగ్రహం చుట్టూతా ఎటువంటి ఫ్లెక్సీలు పెట్టకుండా ఎటువంటి రాజకీయ పార్టీల తోరణాలు కట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తోరణాలు కట్టకుండా తగిన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ సర్కిల్లో విగ్రహం పైన లైటింగ్ ను పెట్టి తిరిగి కలర్స్ తో వాటర్ ఫౌంటెన్ ను పునరుద్ధరించాలని కోరారు. అక్కడ ఒక బోర్డును పాతి ఈ నిబంధనలను అతిక్రమించిన వారికి రూపాయలు ఐదువేలు జరిమానా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును పెడతామని హెచ్చరిస్తూ బోర్డును ఏర్పాటు చేయాలని తెలిపారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ కు తగినంత నిధులను కేటాయించి ప్రజాస్వామిక పద్ధతిలో తగిన నియమ నిబంధనలతో దానిని నిర్వహించాలని కోరారు.

# భద్రాచలంలో ఇంధన సెగ.. బంకుల వద్ద వాహనదారుల బారులు..!

- సాధారణ పెట్రోల్ 'నీల్'.. పవర్ పెట్రోలే దిక్కు
- క్యాన్లలో ఇంధన నిల్వపై సామాన్యుల ఆగ్రహం
- అధికారుల పర్యవేక్షణ కరువు.. ఇబ్బందుల్లో రవాణా రంగం

భద్రాచలం మహా : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్ర రూపం దాల్చింది. గత రెండు రోజులుగా ఇంధన సరఫరాలో ఏర్పడిన అంతరాయం కారణంగా పట్టణంలోని పలు పెట్రోల్ బంకులు వెలవెలబోతున్నాయి. ఉన్న కొద్దిపాటి స్టాక్ కోసం వాహనదారులు ఎండను సైతం లెక్కచేయకుండా గంటల తరబడి క్యూలైన్లలో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. పట్టణంలోని ప్రధాన బంకుల్లో సాధారణ పెట్రోల్ నిల్వలు నిండుకోవడంతో, యాజమాన్యాలు కేవలం 'పవర్' (ప్రీమియం) పెట్రోల్‌ను మాత్రమే విక్రయిస్తున్నాయి. లీటరుకు అదనంగా చెల్లించాల్సి వస్తుండటంతో సామాన్య, మధ్యతరగతి వాహనదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. "సాధారణ పెట్రోల్ అడిగితే లేదని చెబుతున్నారు, పవర్ పెట్రోల్ పోయించుకోలేక ఇబ్బంది పడుతున్నాం" అని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డీజిల్ కొరత కారణంగా రవాణా రంగంపై తీవ్ర ప్రభావం పడుతోంది. లారీలు, ఇతర భారీ వాహనాలు బంకుల వద్దే నిలిచిపోయాయి. పలు చోట్ల 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తుండటంతో అంతరాష్ట్ర ప్రయాణికులు, అత్యవసర పనులపై వెళ్లే వారు మార్గమధ్యలో ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా, కొందరు వ్యక్తులు నిబంధనలకు విరుద్ధంగా టిన్నులు, క్యాన్లలో ఇంధనాన్ని భారీగా నింపుకుపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల క్యూలో ఉన్న సామాన్యులకు ఇంధనం అందడం లేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తనిఖీలు లేకపోవడం వల్లే ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. పట్టణంలో నెలకొన్న ఈ కృత్రిమ కొరతను నివారించడానికి పౌర సరఫరా అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. సరఫరాను క్రమబద్ధీకరించి, అక్రమ నిల్వలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని, సామాన్యులకు ఇబ్బంది కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### ఖబర్దార్ భద్రాచలం పంచాయతీ ఈవో శ్రీనివాస్...

# బహిరంగ క్షమాపణ చెప్పాలి

- కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీలు చించడంపై యూత్ కాంగ్రెస్ ఆగ్రహం
- వెంటనే క్షమాపణ చెప్పకపోతే దశలవారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరిక




భద్రాచలం మహా : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భద్రాచలం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడారి ప్రదీప్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.శ్రీరామనవమి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, రాష్ట్ర మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, మాజీ కేంద్ర మంత్రి మరియు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు శ్రీ పోరికి బలరాం నాయక్ గారి ఫోటోలతో భారీ ఫ్లెక్సీ కటౌట్‌ను భద్రాచలం బ్రిడ్జ్ సెంటర్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సుమారు 15 నుండి 20 రోజులుగా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉన్న ఆ ఫ్లెక్సీని ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ కొంతమంది చెప్పుడు మాటలు విని, బి.ఆర్.ఎస్. పార్టీ తొత్తుగా వ్యవహరిస్తూ తెల్లవారుజామున చించి, ముక్కలు ముక్కలుగా చేసి చెత్త ట్రాక్టర్‌లో వేసి డంపింగ్ యార్డ్‌లో పడేయించడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఇది తమ అభిమాన నాయకులను, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, ఎంపీ పోరికి బలరాం నాయక్ గారిని అవమానపరచడమేనని, భద్రాచలం ఈవో దురహంకారానికి ఇది నిదర్శనమని మండిపడ్డారు. వెంటనే భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో యూత్ కాంగ్రెస్ తరపున ఈవోపై గతంలో చేసిన కార్యక్రమాల పై దశలవారీ ఆందోళనలు చేపట్టి, సంబంధిత మంత్రులకు ఫిర్యాదులు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో భద్రాచలం యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## టాలీవుడ్‌ని భయపెడుతున్న నయా ట్రెండ్

మనిషి జీవితం రోజురోజుకీ మారుతోంది. మరోవైపు సినిమాలు తీసే, చూసే విధానం కూడా మారుతోంది. ఒకప్పుడు స్టార్ హీరోతో కమర్షియల్ మూవీ తీస్తే చాలు.. కథ కొంచెం అటుఇటుగా ఉన్నాగానీ 50, 100 రోజుల పాటు ఆడేవి. మరి ఈ తరహా చిత్రాలపై జనాలకు మోజు తగ్గిందో లేదంటే నిర్మాతల అత్యుత్సాహం కొంపముంచుతోందో తెలియట్లేదు గానీ తెలుగు సినిమాల జీవితకాలం తగ్గిపోయింది. కేవలం మూడంటే మూడు రోజులకు వచ్చేసింది. మరి ఈ పరిస్థితికి ఎవరు కారణం? ప్రస్తుతం ఏం జరుగుతోంది?

ఒకప్పుడు 50,100 రోజుల పాటు సినిమాలు ఆడేవి. తర్వాత అవి వారాలకు వచ్చాయి. ఇప్పుడు మొదటి వీకెండ్ అయ్యేసరికి సినిమా పరిస్థితి అటో ఇటో తేలిపోతోంది. శుక్రవారం రిలీజైన చిత్రానికి ఆదివారం వచ్చేసరికల్లా హిట్ లేదా ఫ్లాప్ అనే ముద్రపడిపోతుంది. హిట్ అయితే సోమవారం నుంచి కాస్తోకూస్తో జనాలు వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తారు. ఫ్లాప్ అని టాక్ వస్తే మాత్రం థియేటర్ వైపే చూడట్లేదు.

ఒకప్పుడు సినిమా టాక్ యావరేజ్‌గా ఉన్నా సరే వారం, పదిరోజుల తర్వాత పికప్ అయ్యేది. మౌత్ టాక్ ఇందులో కీలక పాత్ర పోషించేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. కనీస ఊపిరి పీల్చుకునేంత టైమ్ కూడా సినిమాలకు దొరకట్లేదు. దీనికి కారణం సోషల్ మీడియా. ఒకప్పుడు జనాలు స్వయంగా థియేటర్‌కి వెళ్లి సినిమా చూసి.. నచ్చితే నలుగురికి చెప్పేవారు. కానీ ఇప్పుడు మొదటి షో పూర్తయ్యేసరికే ట్విటర్ రివ్యూలు, పబ్లిక్ టాక్ అని మూవీ రిజల్ట్ చాలా వేగంగా బయటకొచ్చేస్తుంది. దీంతో ఆడియెన్స్ వెళ్లాలా వద్దా అనేది డిసైడ్ అయిపోతున్నారు.

సినిమాల లైఫ్ తగ్గడానికి మరో కారణం 'అంచనాలు'. కొందరు హీరోలు, దర్శకులు.. తమ సినిమాలో అది ఉంది, ఇది ఉంది అని చెప్పి అంచనాలు పెంచేస్తున్నారు. తీరా చూస్తే ఓస్ ఇంత దానికా అంత హడావుడి అని జనాలకు అనిపిస్తోంది. దీంతో ఆయా మూవీస్ నచ్చట్లేదు. ఇప్పటి జనరేషన్ ప్రేక్షకులు.. ప్రతి మూవీలోనూ 'వావ్ ఫ్యాక్టర్' ఉందా లేదా అని వెతుకుతున్నారు. కథ పక్కనబెడితే సర్‌ప్రైజ్ లేదా ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎలిమెంట్స్ లాంటివి ఉన్నాయా లేదా అని చూస్తున్నారు. అలాంటివి లేకపోతే ఆ సినిమాని పట్టించుకోవట్లేదు. దీని వల్ల నెమ్మదిగా సాగే కంటెంట్ ఉన్న చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర నిలబడలేకపోతున్నాయి.

ఈ నెలలోనే చూసుకుంటే డెకాయిట్, బైకర్, రాకాస సినిమాలు పాజిటివ్ టాక్ తెచ్చుకున్నాయి. కానీ యావరేజ్‌గా ఉన్నాయని ఆడియెన్స్ ఫిక్సయిపోవడంతో మూడు రోజులకు మించి ఊపు కొనసాగించలేకపోయాయి. చిత్రబృందాలు ఎంతలా ప్రమోషన్స్ చేసినా ప్రేక్షకులు లైట్ తీసుకున్నారు. ఒకప్పుడు ఈ తరహా చిత్రాలకు లాంగ్ రన్ ఉండేది. కానీ ఇప్పుడు అలాంటిదేం లేదంటేనే పరిస్థితి ఎంతలా మారిపోయిందో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పుడివే దర్శకనిర్మాతలకు అతిపెద్ద సవాళ్లుగా మారిపోయాయి. ఇండస్ట్రీ ధోరణి కూడా మొదటి వీకెండ్ అయ్యేసరికి ఎలాగోలా డబ్బులొచ్చేస్తే చాలులే అన్నట్లే తయారైంది. మరోవైపు ఆడియెన్స్ టేస్ట్ కూడా మారిపోతోంది. ఒకప్పుడు సినిమాలు చూసి బాగుంది బాగోలేదు అని అనుకునేవారు. కానీ ఇప్పుడంతా ఫస్ట్ డే ఫస్ట్ షోకే డిసైడ్ అయిపోతున్నారు. టాక్ బాగోలేకపోతే సినిమాని నిర్దాక్షిణ్యంగా వదిలేస్తున్నారు. మరోవైపు ఓటీటీలో ప్రతి వీకెండ్ వస్తున్న పరభాషా సినిమాలు కూడా థియేటర్లలో రిలీజ్ అవుతున్న తెలుగు చిత్రాల జీవితకాలం తగ్గడానికి ఓ రకంగా కారణమవుతున్నాయి. ఇదే ట్రెండ్ కొనసాగితే మాత్రం టాలీవుడ్‌కి రాబోయేది గడ్డుకాలమే!

## ఎందుకు సినిమాలు తీస్తున్నానో అప్పుడే అర్థమైంది: రాజమౌళి



దర్శకధీరుడు రాజమౌళి ఇప్పుడు వారణాసి ప్రమోషన్స్‌లో బిజీ అయిపోయాడు. వచ్చే ఏడాదిలో విడుదలయ్యే ఈ సినిమాకు ఇప్పటి నుంచే ప్రచారం మొదలు పెట్టాడు. తాజాగా ఈ మూవీ గ్లింప్స్‌ని మెక్సికోలో జరుగుతోన్న 'కామిక్‌కాన్ ఎక్స్‌పీరియన్స్ 2026'లో ప్రదర్శించారు. ఈసందర్భంగా రాజమౌళి వీడియో ద్వారా అక్కడి ప్రేక్షకులకు సందేశమిచ్చారు. 'నాకు మెక్సికో అంటే చాలా ఇష్టం. నేను తెరకెక్కించిన బాహుబలి మూవీలో కూడా సిటీ సెంటర్ నిర్మాణానికి చిచెన్ ఇట్జా(మెక్సికోలో ఒక నగరం) స్ఫూర్తిగా తీసుకున్నా. గత 25 ఏళ్లుగా నేను సినిమా రంగంలోనే ఉన్నాను.ఎంతో కష్టపడి సినిమాలు చేస్తున్నాను. మనం తెరకెక్కించిన చిత్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తే ఆ ఆనందం మాటల్లో చెప్పలేం. ఆర్ఆర్ఆర్ సినిమాను ప్రపంచమంతా ఆదరించినప్పుడు నా సంతోషానికి అవధులు లేవు. నాటు నాటు పాటకు ప్రపంచం అంతా స్టెప్పులేస్తుంటే.. అది చూసి చాలా సార్లు ఎమోషనల్ అయ్యాను. అప్పుడే నేను సినిమాలు ఎందుకు చేస్తున్నానో అర్థమైంది. వీలైనంత వరకు ప్రపంచం మెచ్చే చిత్రాలనే తెరకెక్కించడానికి ప్రయత్నిస్తాను' అని రాజమౌళి అన్నారు. వారణాసి విషయానికొస్తే.. మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న టైమ్ ట్రావెల్ అండ్ యాక్షన్ అడ్వెంచరస్ సినిమా ఇది. ఈ సినిమాలో రుద్రగా, రాముడిగా మహేశ్‌బాబు ద్విపాత్రాభినయం చేస్తున్నారు. మందాకినిగా ప్రియాంకా చోప్రా, విలన్ కుంభ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్, ఓ కీలక పాత్రలో ప్రకాశ్‌రాజ్ నటిస్తున్నారు.కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న విడుదల కానుంది.

## హీరో సంచలన నిర్ణయం.. రీషూట్ చేస్తున్న మేకర్స్?



అఖిల్ అక్కినేని హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'లెనిన్'కు విడుదల ముందే కష్టాలు మొదలయ్యాయని తెలుస్తోంది. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా విడుదల విషయంలో ఇప్పటికే ఒక్కసారి వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జూన్ 26న రిలీజ్ చేస్తామని కొత్త తేదీని ప్రకటించారు. అయితే, ఇప్పుడు తాజాగా వస్తున్న రూమర్స్ ప్రకారం చూస్తే జూన్‌లో లెనిన్ రావడం కష్టమేనని తెలుస్తోంది. 'లెనిన్' మూవీ గురించి ఇండస్ట్రీలో వస్తున్న రూమర్స్ ప్రకారం రీషూట్ చేస్తున్నారని టాక్ వినిపిస్తుంది.. ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే ఏడాదికి పైగా నిర్మాణ దశలోనే ఉంది. అయితే, అఖిల్ కోరికమేరకు కొన్ని సీన్స్ రీషూట్ చేయాలని మేకర్స్ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో ఈ మూవీ జూన్ 26న విడుదల కావడం కష్టమేనని గుసగుసలు మొదలయ్యాయి. లెనిన్ నుంచి ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, గ్లింప్స్ ప్రేక్షకులను మెప్పించాయి. సినిమాపై భారీగానే బజ్ క్రియేట్ అయింది. ప్రేక్షకుల అంచనాలను లెనిన్ అందుకుంటాడో లేదో కొద్దిరోజుల్లోనే తేలనుంది. అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్ఎల్‌పీ, సితార ఎంటర్‌టైన్మెంట్స్‌పై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు.

## కాజల్ రెడీ.. రకుల్ ఇంకా వెయిటింగ్!



నందమూరి బాలకృష్ణ సినిమా నుంచి నయనతార తప్పుకోవడంతో తాజాగా కాజల్ అగర్వాల్‌ను ఆ ప్రాజెక్ట్‌లోకి తీసుకున్నారు. దీంతో కాజల్ మరోసారి మెయిన్ లీడ్‌గా టాలీవుడ్‌లో అడుగుపెడుతోంది. పెళ్లయ్యాక, బిడ్డకు జన్మనిచ్చినా కాజల్ సినిమాలు చేయడం ఆపలేదు. భగవంత్ కేసరి, సత్యభామ, కన్నప్ప వంటి చిత్రాల్లో కాజల్ నటించింది. ఇక ఇప్పుడు మరోసారి ప్రధాన పాత్రతో వస్తోంది. ఇది తనకు రీఎంట్రీ లాంటిదే. అయితే రకుల్ ప్రీత్ పరిస్థితి మాత్రం ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. టాలీవుడ్‌లో ఆమెకు పెద్ద గ్యాపే వచ్చింది. ఆ మధ్య వచ్చిన ఇండియన్2తో మళ్లీ తన ఇన్నింగ్స్ మొదలుపెట్టాలని ఆశించింది. కానీ ఆ అవకాశాలు ఫలించలేదు. ఆ సినిమా తర్వాత ఆమెకు సౌత్‌లో కొత్త ప్రాజెక్టులు ఏమాత్రం దొరకలేదు. ఈ మధ్యకాలంలో బాలీవుడ్‌లో మాత్రం రకుల్ పలు సినిమాలు చేసింది. మంచి ప్రాజెక్టు దొరికితే సౌత్‌లో తిరిగి అడుగుపెట్టాలని చూస్తోంది. కొత్త ఏడాదిలో సౌత్‌లోకి రీఎంట్రీ చేస్తానని రకుల్ ప్రకటించింది. కానీ ఎందుకో ఇప్పటివరకు ఆ ప్రకటనకు సంబంధించిన ప్రాజెక్టు ఏదీ వెలుగులోకి రాలేదు.

## 'మండాడి' కోసం 100 రోజులు కేటాయించిన సుహాస్



సుహాస్, సూరి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'మండాడి'. ఇప్పటికే ఫస్ట్ లుక్ పోస్టర్లు, టైటిల్ పోస్టర్లతో అందరిలోనూ ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది. ఈ సినిమా అంతా కూడా తీరప్రాంతం, మత్స్యకారుల నేపథ్యంలో సాగుతుంది. ఇక ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాని ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ నిర్మిస్తోంది. మదిమారన్ పుగళేంది తెరకెక్కిస్తున్న ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ పూర్తయింది. ఎంతో సుదీర్ఘమైన, సవాలుతో కూడిన షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ పూర్తయిందని మేకర్స్ తెలిపారు. ప్రతీదీ రియలిస్టిక్‌గా ఉండాలన్న ఉద్దేశంలో రియల్ లొకేషన్స్‌లో ఎంతో శ్రమించి షూటింగ్ చేశారు. ఉత్కంఠభరితమైన యాక్షన్ సన్నివేశాలు, ఎమోషనల్ సీన్స్, ఒళ్లుగగుర్పొడిచే సెయిల్‌బోట్ రేస్ సన్నివేశాలు ఇలా ఎన్నెన్నో ఈ చిత్రంలో ఉన్నాయి.
ఇప్పుడు షూటింగ్ కంప్లీట్ అవ్వడంతో పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాల్ని ప్రారంభించారు. సూరి, సుహాస్‌లు పాత్రలకు తగ్గట్టుగా తమ శరీరాకృతిని, లుక్స్‌ను మార్చుకున్న సంగతి తెలిసిందే. ఇక ఈ మూవీతో సుహాస్ కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతోన్నారు. ఇందులో సుహాస్ ఓ డిఫరెంట్ పాత్రను పోషించారు. ఇక ఈ ప్రాజెక్ట్ కోసం సుహాస్ ఏకంగా వంద రోజుల్ని కేటాయించారు. వంద రోజుల కాల్ షీట్‌లను ఇవ్వడం చూస్తుంటే అతనికి ఈ మూవీ మీద ఎంత నమ్మకం ఉందో అర్థమవుతోంది. మరి ఈ చిత్రంతో సుహాస్ పాన్ ఇండియా యాక్టర్ అవుతాడో చూడాలి.
ఈ మూవీలో మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటించగా.. సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ కీలక పాత్రలను పోషించారు. ఈ చిత్రానికి సంగీతాన్ని జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించగా, ఎస్.ఆర్. కథిర్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు.



## ప్రియాంక చోప్రాకు అరుదైన గౌరవం

హీరోయిన్ ప్రియాంక చోప్రాకు అరుదైన గౌరవం లభించింది. ఆమెను 'గ్లోబల్ వాన్ గార్డ్' పురస్కారం వరించింది. ఆసియా పసిఫిక్ కమ్యూనిటీకి చెందిన అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులను 'గోల్డ్ హౌస్' సంస్థ 'గోల్డ్ గాలా' ఈవెంట్‌లో సత్కరిస్తుంటుంది. 'గోల్డ్ గాలా - 2026' ఐదో వార్షికోత్సవం ఈ ఏడాది మే 9న లాస్ ఏంజిల్స్‌లోని మ్యూజిక్ సెంటర్‌లో జరగనుంది. ఈ వేడుకలోనే ప్రియాంక చోప్రా గ్లోబల్ వాన్ గార్డ్ సత్కారం అందుకోనున్నారు. సినిమా పరిశ్రమలో పాతిక సంవత్సరాల కెరీర్, ఏషియన్ పసిఫిక్ అండ్ వెస్ట్రన్ ఇండస్ట్రీల మధ్య వారధిగా ఉండటం వంటి అంశాల నేపథ్యంలో ప్రియాంకను ఈ అవార్డుకి ఎంపిక చేశారు. ప్రియాంకతో పాటు అమెరికన్ నటుడు చార్లెస్ మైఖేల్ మెల్టన్, సౌత్ కొరియన్ సింగర్ కిమ్ యూన్ జే వంటి వారు ఈ వేడుకలో పురస్కారాలను అందుకోనున్నారు. 'ఏ న్యూ గోల్డ్ వరల్డ్' థీమ్‌తో జరగనున్న 'గోల్డ్ గాలా - 2026' ఈవెంట్‌లో సినీ ఇండస్ట్రీతో పాటు వ్యాపారం, ఫ్యాషన్, స్పోర్ట్స్ వంటి ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన వారికి కూడా అవార్డులను ప్రదానం చేస్తారు. వివిధ రంగాలకు చెందిన 650 మంది ప్రముఖుల సమక్షంలో 'గోల్డ్ 100' జాబితాలో ఉన్న వారికి అవార్డులు ప్రదానం చేస్తారు.

## కేరళలో యాక్షన్



హీరోయిన్ రష్మికా మందన్న యాక్షన్ బాట పట్టారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'మైసా'. రవీంద్ర పుల్లె రచన, దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో ఈశ్వరీ రావు, గురు సోమసుందరం, రావు రమేశ్ ఇతర పాత్రలుపోషిస్తున్నారు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ మూవీ తాజా షెడ్యూల్ కేరళలో ప్రారంభం అయింది. ''యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న చిత్రం 'మైసా'. ఈ మూవీలో రష్మిక గోండు గిరిజన అమ్మాయిగా కనిపించనున్నారు. పాన్ ఇండియాగా రూపొందుతోన్న ఈ మూవీలో తన కెరీర్‌లో అత్యంత సవాల్‌తో కూడిన పాత్ర చేస్తున్నారు రష్మిక. 15 రోజుల పాటు జరగనున్న యాక్షన్ ప్యాక్డ్ షూటింగ్ షెడ్యూల్‌ను కేరళలో ప్రారంభించాం. కేచా ఖంపక్డీ మాస్టర్ హై ఓల్టేజ్ యాక్షన్ కొరియోగ్రఫీని అందిస్తున్నారు. రష్మికతో పాటు కీలక నటీనటులు పాల్గొంటున్న ఈ యాక్షన్ షెడ్యూల్ సినిమాలో మేజర్ హైలెట్‌గా నిలిచేలా ఉంటుంది. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ ఆండి లాంగ్ యాక్షన్ సన్నివేశాలను పర్యవేక్షిస్తున్నారు'' అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోయ్, కెమెరా: శ్రేయాస్ పి. కృష్ణ.

## లావణ్య త్రిపాఠి మూవీ.. రిలీజ్ డేట్ ప్రకటన







మెగా కోడలు లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ నటించిన చిత్రం 'సతీ లీలావతి'. పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన ఈ మూవీ నుంచి తాజాగా మరో అప్‌డేట్ వచ్చింది. మార్చి 6న విడుదల కావాల్సిన ఈ చిత్రం పలు కారణాల వల్ల వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. దర్శకుడు తాతినేని సత్య తెరకెక్కించిన ఈ మూవీని ఆనంది ఆర్ట్స్ సమర్పణలో నాగమోహన్ నిర్మిస్తున్నారు. ఇందులో వి.కె.నరేశ్, వి.టి.వి.గణేశ్, సప్తగిరి వంటి వారు నటిస్తున్నారు. సంగీతం మిక్కీ జె.మేయర్ అందిస్తున్నారు. 'సతీ లీలావతి' చిత్రం మే 8న విడుదల కానుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. భార్యాభర్తల మధ్య గొడవలు సహజం. ఇదే పాయింట్‌తో ఈ మూవీని తెరకెక్కించారు. ఈ కథలో భార్యగా లీలావతి పాత్రలో లావణ్య త్రిపాఠి నటించగా.. భర్తగా దేవ్ మోహన్ నటించారు. లావణ్య పెళ్లి తర్వాత వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై సోషల్‌మీడియాలో బజ్ క్రియేట్ అయింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com